ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003

ఉదయం ★ ★ Regd. A-394

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాజుయల్ 99 అం॥ వరకు		
కంటాక్టు	కాలం అం. 1కి	4-00
(100 అం. 12 నెలలు	,,	3-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

సంపుటి: 1 సంచిక: 181 :: సికిందరాబాద్, 3-4-1961 సోమవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

మంత్రివర్గ విస్తరణ వ్యవహారంలో ప్రధాని ఆదేశాలకు నిరీక్షణ

ముఖ్యమంత్రి సంజీవయ్య ప్రకటన

ఢిల్లీలో కాంగ్రెసు అగ్రనాయకులకు పూర్వాపరాలన్నీ నివేదించినట్లు వివరణ

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాదు, ఏప్రిల్ 2

ఆంధ్ర మంత్రివర్గ విస్తరణ వ్యవహారంలో ప్రధానినెహ్రూ ఆదేశాలకు తాను నిరీక్షిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదర సంజీవయ్య నేడిక్కడ బేగంపేట విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ వెల్లడించారు.

గత 31వ తేదీన హుటాహుటి ఢిల్లీ వెళ్ళిన ఆంధ్రముఖ్యమంత్రి రాష్ట్ర రాజకీయ పరిణామాలు, పూర్వాపరాలు అన్నీ ప్రధాని నెహ్రూకు, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్, యు యస్ ధేబర్‌గారలకు వివరించామన్నారు

కేంద్ర వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ కృష్ణప్ప, శ్రీరాంరెడ్డిగారల మధ్య వర్తిత్వంతో, ఆంధ్రకాంగ్రెసులోని ఉభయవర్గాలమధ్య కుదిరిన ఒప్పందానికి సంబంధించిన వివరాలను ఢిల్లీలో నాయకులకు శ్రీ సంజీవయ్య నివేదించారు.

ఆ ఒప్పందం ప్రకారం, కొత్తగా మంత్రివర్గంలోకి తీసుకోవలసిన నలుగురి విషయమై ఉత్పన్నమైన విభిన్నాభిప్రాయాలు, విభేదాలను గూడా వారు ఢిల్లీలో అగ్రనాయకులకు నివేదించినట్లు తెలుస్తోన్నది

ఆంధ్రకాంగ్రెసు విభేదాల పరిష్కారం విషయంలో ప్రధానినెహ్రూ ఆదేశాలకోసం నిరీక్షిస్తున్నానని శ్రీ సంజీవయ్య విలేకరులతో అన్నారు.

పేర్లజాబితా వార్త ఖండన

ఢిల్లీ దినపత్రికలో నలుగురి పేర్లను సమర్పించినట్లు వెలువడిన వార్తలో సత్యం యీమాత్రమూ లేదన్నారు. ఆ పత్రికలో శ్రీ చెలవల్లి రాజా, ఏ. సి. సుబ్బారెడ్డి జె పి నరసింగరావు, పి జనారెడ్డిగారల పేరను సమర్పించినట్లు ఒక వార్త పడింది.

కొత్తగా మంత్రులను నియమించే విషయంలో నిర్దిష్టమైన నిర్ణయమేదీ గైకొనలేదని వారు స్పష్టపరిచారు

నూతనంగా మంత్రులను నియమించే విషయంలో ఉత్పన్నమైన విభేదాలను కూలంకషంగా చర్చించారని తెలుస్తోంది.

ముఖ్యమంత్రి మరో ఐదారు రోజులుదాకా, తిరిగి రాజధానికి రావటం లేదు కాబట్టి మంత్రివర్గ విస్తరణ సమస్య యీలోగా ఏవిధమైన అత్యవసర సమస్య కాబోదనీ, ఐతే అంతమాత్రాన మంత్రివర్గ విస్తరణ నిలిచిపోతుందని అనుకోటానికి వీలులేదనీ తోస్తోంది

ఐక్యసంఘటనతరఫున శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఒకజాబితాసమర్పిస్తే దాని లోనించి ముగ్గురిని మంత్రులుగా నియమించక్తుం సంభవించవచ్చునని ముఖ్యమంత్రికనన్నిహితులైనవారంటున్నారు.

ఢిల్లీలోవుండగా, అగ్రనాయకులతో రాష్ట్రరాజకీయాలు, శ్రీ పట్టాభి రామారావు రాజీనామా సమస్యను గూడా ముఖ్యమంత్రి చర్చించినట్లు తెలుస్తోంది.

విమానాశ్రయం వద్ద శ్రీ సంజీవయ్యను పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, పశుసంపదా మంత్రి శ్రీ పి రంగారెడ్డి శ్రీ నరోత్తమరెడ్డి ప్రభృతులు కలుసుకొన్నారు

శ్రీసంజీవయ్య ఇక్కడ దిగకుండా అది విమానంలో మద్రాసుకు వెళ్ళారు. తిరిగి ఏప్రిల్ 7వ తేదీకి వారు రాజధాని నగరం చేరుకుంటారు.

ఆ విమానంలోనే రాష్ట్ర ఆరోగ్య మంత్రి మద్రాసుకు బయలుదేరారు. అక్కడనుంచి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు నెల్లూరు వెళ్తారు.

ఢిల్లీనుంచి లోక్‌సభకు ఉపఎన్నిక

మందకొడిగా పోలింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ఉత్తరప్రదేశ్ మంత్రిగా నియమితమైన శ్రీమతి సుచేతా కృపలానీ రాజీనామా యివ్వడంవల్ల ఏర్పడిన లోక్‌సభ సభ్యత్వ స్థానానికి నేడు పోలింగ్ ప్రారంభమైంది

పోలింగ్‌భూతాలన్నింటిలోను ఉదయం గం॥ 8.30 లకు పోలింగ్ ప్రారంభమైంది ఒక్క సహర్‌గంజ్ ప్రాంతంలోతప్ప, మిగతా బూత్ పోలింగ్ చాలామందకొడిగాజరిగింది

ఈ నియోజకవర్గంలో మొత్తం 2[illegible] వేలమంది ఓటర్లు ఉన్నారు. వీరిలో ఎక్కువమంది ప్రభుత్వ సిబ్బంది; శాంతిభద్రత నిర్వాసితులు

ఈ ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రాణాజంగ్ బహదూర్ సింగుతో నలుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

శ్రీమతి మన్‌మోహిని సెహగల్ స్వతంత్రపార్టీ అభ్యర్థిని గను, ప్రొఫెసర్ బాలరాజ్ మధోక్ (జనసంఘం) శ్రీ హరిలాల్ సాక్సేనా (హిందూమహాసభ) ఇంప్రకాశ్ గుప్తా స్వతంత్రులుగను పోటీ చేస్తున్నారు.

జిల్లా ఆరోగ్య మండలుల స్థాపనకు ప్రభుత్వయోచన

హైదరాబాదు, ఏప్రిల్ 2

జిలాల స్థాయిలో ఆరోగ్య మండలులను ఏర్పాటు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పిస్తోంది

జిల్లా స్థాయిలో నిర్వహించబడుతున్న వివిధ ఆరోగ్య పథకాల మధ్య సమన్వయం కుదర్చటమే ఈ మండలుల కర్తవ్యం.

మార్చి 29వ తేదీన జరిగిన రాష్ట్ర ఆరోగ్య మండలి ప్రథమ సమావేశంలో ఈ సూచన చేయబడింది

ఈ మండలి ఈ నెల 27వ తేదీ కూడా సమావేశమౌతుంది

రామారావు సంస్మరణార్థం పత్రికా రచనకు పీఠం

ఏదేని విశ్వవిద్యాలయంలో స్థాపించాలని రాష్ట్ర జర్నలిస్టుల సంఘం సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2

స్వప్రసిద్ధ పత్రికా రచయిత స్వర్గీయ శ్రీ కోటంరాజు రామారావు సంస్మరణార్థం దేశంలోని ఏదో ఒక విశ్వవిద్యాలయంలో పత్రికా రచనకు ఒక పీఠాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ పత్రికల సంఘం నేడు సూచించినది.

ఆంధ్ర ప్రదేశ్ పత్రికారచయితల సంఘం వార్షిక సర్వ సభ్య సమావేశం నేడిక్కడ జరిగినప్పుడు పై సూచన చేస్తూ ఒక తీర్మానం ఆమోదించారు అందుకు అవసరమైన చర్యలు గైకొనవలసినదిగా తీర్మానం భారతీయ పత్రికా రచయితల సమాఖ్యను కోరింది

స్వర్గీయ రామారావు, పండిత్ వంత్, బుద్ధిరాజు నాగేశ్వరరావు (బందరు) మృతి పట్ల సంతాపాన్ని ప్రకటిస్తూ సమావేశం తీర్మానాలు ఆమోదించినది

రాష్ట్రంలో ప్రధాన పత్రికల కేంద్రంగా అభివృద్ధి చెందిన విజయవాడ పట్టణంలో సంఘం శాఖను పటిష్ఠవంతం చేయటానికిగాను త్రియుతులు ఎం చంద్రశేఖరం పి. వి. రాజగోపాలరావు, శ్రీ ఎ. బి కె ప్రసాద్‌తో ఒక ఉపసంఘాన్ని నియమించినది.

ఇతివేంద్రంలో మెడుల్ విలేకరిగా నియమితులై వెళ్ళిన సంఘ మాజీ అధ్యక్షుడు శ్రీ ఆర్. సంపత్, అహమదాబాద్‌కు బదిలీ అయివెళ్ళిన టైమ్స్ ఆఫ్ ఇండియా విలేకరి శ్రీ ఆర్ వి రామన్ సంఘానికి చేసిన సేవను ప్రశంసిస్తూ సమావేశం మరో తీర్మానం ఆమోదించినది

కోర్టులో పత్రికా రచనయితల కేసులను విజయవంతంగా వాదించి సంఘానికి తోడ్పడిన న్యాయవాదులు శ్రీ పి ఎ చౌదరి శ్రీమతి చౌదరి, శ్రీమతి కె. అమరేశ్వరి, శ్రీ కె కృష్ణమూర్తిగారలను అభినందిస్తూ సమావేశం పరో తీర్మానం చేసినది

1960 61 సంవత్సరపు నివేదికలో

మిగతా 4వ పేజీలో

సోలియో వ్యాధికి మందులు

రెండు వారాలలో సరఫరాలు రాగలవట

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 2

పోలియో వ్యాధి నివారణకై ఉపయోగించటానికి 50 వేల రూపాయల విలువచేసే మందును ఆంధ్ర ప్రభుత్వం రెండు వారాలలో తెప్పిస్తున్నది. భారత ప్రభుత్వం ఈ మందును సరఫరా చేస్తున్నది

గుంటూరులో ప్రబలంగా ఉండిన పోలియోవ్యాధి ఖమ్మానికికూడా వ్యాపించినట్లు గుంటూరులో 25 మందికి ఖమ్మంలో 6 మందికి ఈ వ్యాధి సోకినట్లు తెలుస్తున్నది.

ఈ వ్యాధిని పరిశోధించటానికి భారతవైద్య పరిశోధనామండలి పనుపున ఏర్పాటైన డాక్టర్ దేవ్ కృపా జిల్లాలో పర్యటనను పూర్తి చేసి గుంటూరు వెడుతున్నారు.

పరిశోధనా ఫలితాలను ఇక రెండుమూడు వారాలలో ప్రకటిస్తారని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్యశాఖ అసిస్టెంటు డైరక్టరు డాక్టర్ ప్రఫుల్ పోలియోవ్యాధి పరిశీలనకై నిన్నటిరాత్రి విజయవాడ వెళ్ళారు.

ఫ్రెంచి విదేశాంగ మంత్రి ఢిల్లీ ఆగమనం

ప్రధానితో సమావేశానికి ఎదురుచూస్తున్నట్టు ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

భారత రాజధానినగరంలో రెండు రోజులు గడపడానికిగాను ఫ్రెంచి విదేశాంగ మంత్రి ఎం కూడీ మర్విల్ బాంకాక్ నుంచి నేడు ఇక్కడికి వచ్చారు

భారతదేశానికి రావటం తమకు సంతోషంగా ఉన్నదని తాను ఈ దేశంరావటం ఇదే మొదటిసారి అని ప్రధాని నెహ్రూతో సమావేశానికి ఎదురుచూస్తున్నానని మర్విల్ విమానాశ్రయంలో విలేఖరులతో అన్నారు.

ప్రధాననెహ్రూతో ఏదైనా ప్రత్యేక సమస్యను చర్చిస్తారా అని ప్రశ్నించగా మర్విల్ అంతర్జాతీయ పరిస్థితిపై సాధారణంగా చర్చ జరుగుతుందని అన్నారు.

భారత్ సేవక్ సమాజ్ మహాసభలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 2

భారత్ సేవక్ సమాజ్ వార్షిక సభలు ఏప్రిల్ 8 9, 10 తేదీలలో ఇక్కడ జరుగుతాయి

కమినా స్థావరానికి భారత సేనల చేరిక

నిరోధించటానికి కాంగోలీ దళాల విఫల ప్రయత్నం

ఎలిజబెత్‌విల్లీ, ఏప్రిల్ 2

ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో పనిచేస్తున్న భారతదళానికి చెందిన 600 మంది సైనికులు నేడు పశ్చిమ కటాంగాలో మనోనోకు 200 మైళ్లు నైఋతిదిశలో ఉన్న కమినా సైనిక స్థావరాన్ని చేరుకున్నట్టు కటాంగాలో ప్రభుత్వం ప్రకటించనది.

భారత సైన్యాలు నేడు ఎలిజబెత్‌విల్లీ వస్తాయని వార్త ప్రచారంలోకి రావటంతో కటాంగా సాయుధదళాలు ఈ రోజు ఉదయం విమానాశ్రయాలన్నిటిలోను విమానాలు దిగకుండా కట్టు దిట్టాలుచేసి, మరికొన్నిచోటులకు కల సైరెనులను కావలా ఉంచినది

భారత దేశం కాంగోలో సమితి లక్ష్యాల సాధనకు గాక తన స్వంత లక్ష్యాల సాధనకు ప్రయత్నిస్తున్నదని కటాంగా ప్రభుత్వ వర్గాలవారు ఆరోపించారు

సమితి ఆదేశంలో ఒక కమినా స్థావరానికి భారత సేనలను పంపటం పట్ల వారు తీవ్ర వ్యతిరేకతను వెలిబుచ్చారు భారత సేనలు అక్కడికి వచ్చినటయితే యుద్ధం ప్రకటించినట్టే అవుతుందని మరోసారి బెదిరించారు

కొందరు సమితి అధికారులకు సైతం ఈ విషయం తెలియపరచలేదు కాంగో లో కాంగోలీ వారికి తెలిసిపోవటంతో సమితి ఉద్యోగులుగా పనిచేస్తున్న వారే ఎవ్వరో ఆ వార్తను చేరవేసి ఉండాలని ఈ వర్గంవారు భావిస్తున్నారు

ఐక్యరాజ్య సమితి దళానికి చెందిన కొందరు అధికారులు భారత దేశాన్ని అపఖ్యాతిపాలు చేయటానికి బుద్ధిపూర్వకంగా ప్రయత్నం జరుపుతున్నారనటంలో (కొన్ని పశ్చిమ రాష్ట్ర బార కర్యాలయాలు ఇదివరకే పట్టు కొన్నాయి) సందేహం లేదని వారు అభిప్రాయపడుతున్నారు.

సమితి రహస్యాలు ఈ విధంగా వెల్లడవటం ఇదే తొలిసారి కాదు

ఇదంతా ఉండగా ఇక్కడ భారత దౌత్యదికారి శ్రీ అబ్దుల్ రహమాన్‌కే సమితి తాత్కాలిక ప్రత్యేక ప్రతినిధి అధ్యక్షతతో రెండు సమావేశాలు జరిగాయి ఈ సమావేశాలు వివరాలు తెలియటం లేదు కాని భారత దళం సభ్యులందరినీ ఇక్కడ కటాంగాపైనికే పంపుతారని మాత్రం విశ్వసనీయంగా తెలుస్తున్నది దిల్లైనంతవరకు భారత సైనికులందరినీ ఒకేసారి ఉంచాలని భారత ప్రభుత్వం వేసుకొన్న విజ్ఞప్తిని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి అంగీకరించారు

పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులు

తృతీయ ప్రణాళికలో చేర్పటం సంభవమట

మద్రాసు ఏప్రిల్ 2

పోచంపాడు శ్రీశైలం ప్రాజెక్టులు తృతీయ ప్రణాళికలో చేరగలవనే ఆశాభావాన్ని ఆంధ్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ ప్రకటించారు

రాష్ట్ర తృతీయ ప్రణాళిక పెట్టుబడి మొత్తం రు 303 కోట్లు యీవాయటం ఉండగలదన్నారు.

కులమతాలు ప్రాతిపదికగా ఏర్పడిన పార్టీలు

నిషేధించాలని సిఫార్సు చేయటానికి కాంగ్రెస్ పార్టీ ఉపసంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

కుల, మతాలు ప్రాతిపదికగా ఏర్పడిన పార్టీలు ఎన్నికలలో పాల్గొనకుండా నిషేధించాలని సిఫార్సు చేయటానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సప్త సభ్య ఉపసంగమం నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

కులాలు ప్రాతిపదికగా ఏర్పడిన పార్టీలు ఎన్నికలలో పాల్గొనకుండా నిషేధించాలా అనే సమస్యను పరిశీలించవలసినదిగా ఈ ఉపసంఘాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం ఆదేశించినది ఈ ఉపసంఘానికి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ అధ్యక్షులు.

ఈ విషయంలో తమ నివేదికను ఏప్రిల్ 7వ తేదీనాడు జరగనున్న పార్టీ కార్యవర్గానికి సమర్పించే ముందు ఈ ఉపసంఘం ఇటువంటి నిషేధాన్ని విధించటంవల ఉత్పన్నమయ్యే రాజ్యాంగ, చట్టసంబంధమైన సమస్యలగురించి కేంద్ర న్యాయశాఖ మంత్రితో సంప్రదించగలదని తెలుస్తున్నది,

శ్రీ నెహ్రూ అభిప్రాయం

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సర్వ సభ్య సమావేశం, కార్యవర్గం రెండు కూడా గతవారం రాజకీయాలలో కుల మతాలు ప్రాతిపదికగా ఏర్పడిన పార్టీల పాత్రనుగురించి చర్చజరిపినవి ఆ సమయంలో ప్రధాని నెహ్రూ అటువంటి పార్టీలను నిషేధించాలన్న ప్రతివాదన తీవ్రంగా పరిశీలించ దగినదేనని అభిప్రాయ పడ్డారు.

నేడు జరిగిన సమావేశంలో ఉపసంఘం ఈ విషయంపై రెండు గంటలు పరిశీలన జరిపిన అనంతరం నిషేధం విధించటానికి రాజ్యాంగ సంబంధమైన ఇబ్బందులేవీ ఉండకపోవచ్చునన్నీ, అభిప్రాయాని ఐక్యపరచినది అయితే చట్టసంబంధమైన అంశాలపై, అంటే ఈ చర్యను ప్రజాప్రాతినిధ్యచట్టాన్ని సవరించటం ద్వారా గైకొనాలా అనే విషయంపై న్యాయమంత్రితో సంప్రదించాలని నిర్ణయించినది

మతాలపేర్లు లేనప్పటికీ మత లక్ష్యాలతో పనిచేసే సంస్థల విషయం కూడా న్యాయమంత్రితో సంప్రదించాలని సంఘం అభిప్రాయపడినది

మలేరియా క్రిముల శాస్త్రవిజ్ఞానం!

న్యూయార్క్, ఏప్రిల్ 2

మలేరియాక్రిములు క్రిమి సంహారణ మందులనుగూడా బాధకుండా తట్టుకోగల శక్తి సామర్థ్యాలను పెంపొందించుకుంటున్నాయి

ఈ విషయాన్ని ప్రపంచ ఆరోగ్యసంస్థ వైద్య నిపుణుల బృందంవారు సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు

పెన్సిలిన్‌మందు - అవతరణతో దేశదేశాలలోను సుఖరోగాలు వ్యాప్తిచెందుతున్నాయని అయిత్లే అద్భుతమే మంటే, పెన్సిలిన్‌మందు ఆ జబ్బులకు బాగానే పనిచేస్తున్నదనీ వారు పేర్కొన్నారు.

క్రుశ్చేవ్ యుద్ధాన్ని కోరటంలేదు

హారిమన్ అభిప్రాయం

వాషింగ్టన్, ఏప్రిల్ 2

సోవియట్ ప్రధాని నికితాక్రుశ్చేవ్ ఉపన్యాసకరమైన విధానాన్ని అనుసరిస్తున్నా, ఆయన యుద్ధాన్ని మాత్రం కోరటం లేదని క్నెడీ ప్రత్యేక రాయబారి శ్రీ అవరెల్ హారిమన్ ఒక టెలివిజన్ గష్టీలో అన్నారు

యూరప్, ఆసియాలలోని 8 దేశాలలో పర్యటించి ఆయన ఇక్కడికి తిరిగి వచ్చాడు బెర్లిన్ సమస్యకు సంబంధించినంత వరకు, జర్మన్ పూర్వపు రాజధానిపై తను ఆశించిన మార్పులను సాధించడానికి క్రుశ్చేవ్ కృత నిశ్చయుడైనాడని హారిమన్ అన్నారు.

లోహండిగూడా కాల్పులపై విచారణకు కట్జూ హామీ

సారంగర్, ఏప్రిల్ 2

మొన్నటిదినం బస్తరు జిల్లాలోని లోహండిగూడాలో అడివాసీ ప్రదర్శకులపై జరిగిన పోలీసుకాల్పులు గురించి న్యాయవిచారణ జరిపిస్తామని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కైలాస్ కట్జూ నిన్న యిక్కడ అన్నారు.

వెన్వెంటనే యీ కాల్పులుగురించి మెజస్ట్రేటువిచారణ జరుగుతున్నదన్నారు

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితోకలసి ఒక హరిజన సమావేశంలో పాల్గొనేందుకు శ్రీ కట్జూ యిక్కడకు వచ్చారు.

లోహండిగూడా సంఘటనలు గురించి కేంద్ర హోంశాఖా మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి వ్యాఖ్యానించ నిరాకరించారు తాను మీతం ప్రస్తుతంలో జస్టిస్‌వెళ్ళటం లేదని వారన్నారు

పోలీస్ ఫైరింగ్‌పై అడివాసీ ప్రజలు దాడిచేయగా శుక్రవారం జరిగిన కాల్పులలో 12 గురు మరణించారనీ ఐదుగురు గాయపడ్డారనీ వారలకు విదితమే.

కట్జూ జగదల్‌పూర్ పర్యటన

భోపాల్ ఏప్రిల్ 2

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి డాక్టర్ కైలాస్‌నాథ్ కట్జూ రేపు జగదల్‌పూర్ వెడతారు

ఈ విషయాన్ని ఆయనే ఇక్కడ విలేకరులతో జరిపిన ఇష్టాగోష్టి చర్చలలో సూచించారు

మొన్నటి పోలీసు కాల్పులపై విచారణ జరిపిస్తారా అని ప్రశ్నించగా చెప్పవలసిన విషయాలన్నీ మీరు ముందుగా అసెంబ్లీలో ప్రకటిస్తామని ఆయన అన్నారు

పన్నులు లేని సైప్రస్

అంతా ఒకరోజు ముచ్చట

నికోసియా ఏప్రిల్ 2

సైప్రస్‌లో పన్నుల శాసనాలు నిన్న అర్ధరాత్రితో రద్దయి పోయినప్పటికీ పన్నులు, పన్నుల బకాయిలను యదాప్రకారం వసూలు చేయాలని తాము ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చినట్లు అధ్యక్షుడు మకారియోస్ నిన్నరాత్రి ప్రకటించారు

నేడు సైప్రస్‌లో తిరిగి యదాతథంగా అన్ని పన్నులు అమలులోకి వచ్చాయి.

ప్రజాప్రతినిధి సభలో టర్కిష్ ప్రతినిధులు నిన్నపన్నుల శాసనాల పొడిగించటానికి ప్రభుత్వంచేసిన ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఓటు చేయటంతో అప్రతిష్ఠాదన ఓడిపోయి సైప్రస్‌లో శాంతి చట్టబద్ధమైన పన్నులలేని పరిస్థితి ఏర్పడినది.

ప్రభుత్వ ప్రధానాలాలు సిరాటం కంగా సాంకేతికమైన చర్యలు గైకొనటం తోను నానిధిగా భావిస్తున్నాను అని మకారియోస్ అన్నారు

భారత-పాకిస్తాన్‌ల మధ్య సుహృద్భావం

రచయితల బాధ్యతలపై సాంస్కృతిక మహాసభతీర్మానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

భారత-పాకిస్తాన్‌ల మధ్య సుహృద్భావాన్ని పెంపొందించి, సత్సంబంధాలను నెలకొల్పేందుకు కృషి చేయవలసినదిగా రచయితలను, గ్రంథకర్తలను, పత్రికారచయితలను కోరుతూ భారత-పాకిస్తాన్ సాంస్కృతిక మహాసభ తీర్మానించింది

మూడురోజులనుంచీ జరుగుతున్న యీ మహాసభ నేటితో సమాప్తమైంది.

భావాలను వెల్లడించేటప్పుడు, కోపతాపాలకు, ద్వేషభావానికి తావీయని భాషను వాడాలని కోరారు.

విద్యార్థులకు, పండితులకు, పరిశోధనలు సాగించేవారికి రెండు దేశాలుకూడా రాకపోకల విషయంలో కొత్తరకపు ప్రయాణ సదుపాయాలను చేయాలని యీసభ ఒక తీర్మానంలో సూచించారు

"మన ఉభయదేశాల సహకారమీద ఆధారపడే భవిష్యత్తు ఉన్నదని యిక్కడ సమావేశమైన విజ్ఞులంతా గుర్తించారనే నేను ఆశిస్తున్నాను" అని ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ యీ సమావేశాన్ని ముగిస్తూ వ్యవహరించారు

భారత-పాకిస్తాన్ ప్రజలు ఒకరికొకరు శత్రువులు కారు నేడు వీరు ఇరుగు పొరుగు వారు. మరచి ఇరుగు పొరుగువారి వలనే వారు వ్యవహరించాలి అని అన్నారు ఉపరాష్ట్రపతి

రాబడి పన్నులో రాష్ట్రాలవాటా

ఆర్థికసంఘానికి అస్సాం ప్రభుత్వ సూచన

షిలాంగ్ ఏప్రియల్ 2

రాబడిపన్ను ఆదాయంపై రాష్ట్రాలకు లభించే వాటాజనాభా ప్రాతిపదికపై 75 శాతం రాష్ట్ర విస్తీర్ణ ప్రాతిపదికపై 25 శాతం ఉండాలని అస్సాం ప్రభుత్వం ఆర్థికసంఘానికి నేడు సూచించింది.

ఆర్థికసంఘం ఈ రాష్ట్రంలో కొద్ది రోజులుంటూ ప్రస్తుతం రాష్ట్రాలకు లభించే వాటా జనాభా ప్రాతిపదికపై 90 శాతం విస్తీర్ణ ప్రాతిపదికపై 10 శాతం ఉన్నది.

ఎక్సైజు సుంకాల పై రాష్ట్రాల వాటాను ప్రస్తుత 25 శాతం నుంచి 40 శాతానికి పెంచాలని కూడా అస్సాం ప్రభుత్వం సూచించింది. అమ్మకం పన్ను పానంలో, అదనపు ఎక్సైజు సుంకాన్ని విధించేందుకు ప్రస్తుత వస్తువులకు తోడు అదనంగా మరికొన్ని వస్తువులను చేర్చాలి.

మహిళల విద్యా సౌకర్యాల విస్తరణ

శీఘ్రగతిని జరగాలని శ్రీ మాలి ఉద్ఘాటన

ఇందోర్, ఏప్రిల్ 2

దేశంలో మహిళల విద్యాసౌకర్యాలను శీఘ్రగతిని అభివృద్ధిపరచవలసిన అవసరతను కేంద్రవిద్యామంత్రి డాక్టర్ కె ఎస్ శ్రీమాలి నేడిక్కడ ఉద్ఘాటించారు

మహిళావికాస్ మండలిలో మహిళల సమావేశంలో ప్రసంగిస్తున్న డాక్టర్ శ్రీమాలి దేశంలో ప్రస్తుత సాంఘిక వ్యవస్థను మార్చటానికి మహిళలు కేవలం వ్రాయటం చదవటం నేర్చుకున్నంత మాత్రాన సరిపోదని అన్నారు

మంచి చిత్రాలను ప్రేక్షకులు ఆదరించాలి

:(o):

అప్పుడే నిర్మాతలు ముందుకు వస్తారని సినీనటుడు శ్రీ జగ్గయ్య అభిభాషణ

(ఆంధ్రభూమి విలేఖరి)

నర్సరావుపేట, ఏప్రిల్ 2

మంచి చిత్రాలు రాక పోవడానికి నిర్మాతలకన్నా ప్రేక్షకుల బాధ్యతే ఎక్కువగా ఉంది. మంచి చిత్రాలను ఆదరించే ప్రేక్షకులు వుంటే, నిర్మాతలు మంచి చిత్రాలనే తీస్తారు' అని ప్రముఖ సినీనటుడు శ్రీ కొంగర జగ్గయ్య తమకు ఇక్కడజరిగిన సన్మాన సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

సినీనటుడు శ్రీ కొంగర జగ్గయ్య హాస్యనటుడు శ్రీ అర్వపల్లి సుబ్బారావులకు మార్చి 26 న నర్సరావు పేట పురపాలక సంఘము వారు పౌరసన్మానం చేశారు.

పౌర సన్మానానంతరము పట్టణములోని వివిధ సంస్థలు, సంస్కృతీ పరులు, కళాకారులు, పురప్రముఖులతో ఏర్పడిన "శ్రీ జగ్గయ్య సన్మాన సంఘం" వారి ఆధ్వర్యాన స్థానిక మున్సిపల్ హైస్కూలు ఆవరణలో నుమారు 30 వేలమంది ప్రజల సమక్షంలో శ్రీ జగ్గయ్యకు ఘన సన్మానం జరిగింది. నర్సరావుపేట పట్టణం ఇటీవలి కాలంలో ఇంతటి ప్రజా సమీకరణ చూచియుండలేదు.

పౌర సన్మాన సభకు పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ తుమ్మల రామకోటయ్య చౌదరి అధ్యక్షత వహించారు.

శ్రీ జగ్గయ్యగారికి, ప్రఖ్యాత రంగస్థల హాస్యనటుడు శ్రీ అరవపల్లి సుబ్బారావు గార్లకు పురపాలక సంఘమువారు స్వాగతపత్రమును సమర్పించారు.

స్వాగత పత్రములను శ్రీ మహమ్మద్ మొహిద్దిన్, బి. రామకోటయ్యగార్లు చదివారు.

శ్రీ జగ్గయ్య, శ్రీ అర్వపల్లి సుబ్బారావు సన్మానమునకు తమ కృతజ్ఞతను తెలుపుతూ ఉచితరీతిని సమాధానమిచ్చారు.

తదుపరి శ్రీ జగ్గయ్య సన్మాన సంఘం" వారి ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన సన్మాన సభకు ప్రముఖ జాతీయవాది త్రివేణీ పత్రికానంపాదకులు అయిన శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

సన్మాన సంఘాధ్యక్షులైన శ్రీ కె. వెంగళరెడ్డి స్వాగత వచనములు పలికారు. తదుపరి శ్రీ భంగిరాల వెంకటేశ్వరావధాని గారిని వేద మంత్ర పఠనంతో సన్మాన ప్రారంభమైనది.

తరువాత, పత్రికా రచయితల సంఘం, పట్టణ సాంస్కృతిక సంఘం, కేసరి, ఆర్టు థియేటరు, ప్రగతి పత్రికాధిపతులు, తదితరులు వేరువేరుగా శ్రీ జగ్గయ్య, నటనా కౌశలాన్ని సాహిత్యాభిమానాన్ని కొనియాడు సన్మానపత్రములు సమర్పించారు.

సన్మానసంఘము తరుపున అధ్యక్షులు శ్రీ జగ్గయ్యను ఆశీర్వదించి దుశ్శాలువప, పట్టుబట్టలు, రజత అశోకస్తూపమును బహూకరించారు.

శ్రీ జగ్గయ్యను ఏలువురు పుష్పమాలాలంకరతులను జేసి తమ బహుమతులు సమర్పించారు.

సభ జయప్రదం కావాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు, ప్రఖ్యాత పిలిందర్శకుడు శ్రీ పి పుల్లయ్య, యస్. వి. రంగారావు పసల సూర్యచంద్రరావు యిత్యాదులు పంపిన సందేశాలను శ్రీ మహమ్మద్ మొహిద్దీన్ చదివారు.

తనకు జరిపిన సన్మానానికి శ్రీ జగ్గయ్యగారు కృతజ్ఞత వెల్లడిస్తూ యిలా ఉపన్యసించారు:

"ఆంధ్రదేశంలో గుంటూరు, రాజమండ్రి. విజయనగరం, ప్రాంతాలు రాజకీయంగా, సాంస్కృతికంగా అభివృద్ధిచెందిన ప్రాంతాలు. వెనుకబడిన ప్రాంతంగా పేర్కొనే పల్నాడుకు ముఖద్వారంలోవున్న కళాకారునిగా గుర్తించి నన్ను సన్మానించటం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను.

"సంఘంలో నేను పరస్పర బంధుత, అవగాహన లోపించింది విడికడి జీవించాలనే తత్వం ఏర్పడుతున్నది సంఘం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే వివిధరంగాల మధ్య సమైక్యత అవసరం. స్వాభిమానం, స్వార్థాలకు మానవుడు హద్దులుని ర్మిస్తేనేగాని సాటిమానవుని పరిస్థితి అర్థంకాదు.

మంచి చిత్రాలు రాపటంలేదనే విమర్శను ప్రస్తావించి, ఆ లోపం, చిత్రనిర్మాతలతోపాటు, ప్రేక్షకులు కూడా బాధ్యులన్నారు మంచి చిత్రాలు నిర్మిస్తే డబ్బురావటం లేదని ప్రభుత్వం "అవార్డులు" మాత్రమే యిస్తున్నదనీ, అవార్డుకోసమని నిర్మాతలులక్షలానష్టపడటానికి యిష్టపడరు ప్రభుత్వం ఉత్తమ చిత్రాలకు ధనసహాయంచేయాలి. అవార్డుపొందిన చిత్రాలను విస్తృతపరచి తొలగించి నిర్మాతలను ప్రోత్సహించవచ్చును. ప్రజలు మంచి చిత్రాలను ప్రోత్సహించినవాడే తెలుగు సినిమారంగం అభివృద్ధిచెందుతుందన్నారు శ్రీ జగ్గయ్య.

సభలో శ్రీయుతులు నల్లపాటి వెంకట్రామయ్య, బెల్లంకొండ రామదాసు ప్రభృతులు ప్రసంగించారు.

అధ్యక్షుని అంతోషసన్మానంతో సభ జయప్రదంగా ముగిసినది

రాత్రి రాజావారి కోటలో ప్రదర్శించిన 'చింతామణి' నాటక ప్రదర్శనానికి శ్రీ జగ్గయ్య ప్రారంభోత్సవము చేశారు.

పారిశ్రామిక వేత్తలు శ్రీదత్తు, వెణుగోపాల్ గారలకు సన్మానం

నుచిలీపట్నం ఏప్రిల్ 2

పారిశ్రామిక వేత్తలు శ్రీ కె యస్. దత్తు, శ్రీ వి వేణుగోపాల్ గార్లను సన్మానించుటకు గత 24వ తేది సాయంకాలం శ్రీ లక్ష్మీనరసింహాస్వామయ్య వైశ్యసమాజం వారి ఆధ్వర్యమున సమాజం హాలులో సభజరిగింది శ్రీ యస్ రామాచార్ సభకు అధ్యక్షత వహించారు.

సమాజ అధ్యక్షులు శ్రీ గాడేల్లి శ్రీరాములు స్వాగత మొప్పగా శ్రీ దత్తు, శ్రీ వేణుగోపాల్ గారలకు సన్మాన పత్రాలు సమర్పించబడినవి

శ్రీయుతులు కాశీనాథుని పూర్ణ మల్లిఖార్జునుడు ఎ. గోపాల కృష్ణారావు, జి. రంగనాయకులు కె సుబ్బారావు, సి హెచ్ వి సత్యనారాయణ. సి వెంకటప్పయ్యగారలు సభలో ప్రసంగించారు. సమాజ కార్యదర్శి శ్రీ ఆత్మూరి సోమరావు వందన సమర్పణ చేశారు.

రాత్రినాటి శ్రీ కె యస్ దత్తు, శ్రీ వి వేణుగోపాల్ గార్ల గౌరవార్థము స్థానిక కాంగ్రెసు భవనంలో మిత్రబృందమువారు విందు చేశారు.

ఉత్తమ పశుపోషణకు సన్మానం

తాడేపల్లి గూడెం ఏప్రిల్ 2

ఇటీవల హైదరాబాదు పశుప్రదర్శనలో బహుమతులు పొందిన ఎడ్లజత కిటీవల కస్పా పెంటపాడు గ్రామీణ సభలో గ్రామపంచాయతీ అధ్యక్షుడు శ్రీ బోడగిరి కృష్ణాంజనేయులు, మరొకరు పెండి గంటలు బహూకరించారు. ఎడ్లజత యజమాని శ్రీ కొయ్యలమూడి వెంకన్న (ఉమా మహేశ్వరం) గౌరవార్థం అల్పాహార విందొనర్చారు

ఆ సందర్భంలో పేలుపరకం ఎరువుల పెంపకం గూర్చి పెంటపాడు బ్లాకు పంచాయతీ సమితి ఉద్యోగులు ఉపన్యసించారు. ఆ సభకు యేదాలపలి గ్రామ పంచాయతీ అధ్యక్షుడు అధ్యక్షత వహించెను.

(స్వ వి)

మహబూబా బాదులో శ్రీ శీతారామ కళ్యాణం

మహబూబాబాదు ఏప్రిల్, 2

మార్చి 26న ఇక్కడ శ్రీ సీతారామ కళ్యాణం అతివైభవంగా జరిగింది. పట్టణ పౌరులు, మిథిలా నగరవాలు, అయోధ్యావాసులుగా చీలిపోయారు రెండు జీపుకార్లను రథాలపలె అలంకరించి సీతరాముల విగ్రహాలను వేరు వేరు మార్గాలలో ఊరేగించి, కళ్యాణమంటపానికి చేర్చి, మంగళ వాద్యాలతో, వేదోక్తంగా దేవతా విగ్రహాలకు వివాహం జరిపారు,

సాయంకాలం జరిగిన 'మేజువాణి కార్యక్రమంలో పట్టణంలోని అమ్మలక్కలందరూ పాల్గొన్నారు. మేజువాణి తరువాత శ్రీమతి కౌసల్యాకిషన్ సింగ్ గారి సంగీత కచేరీ జరిగింది. శ్రీయుతులు ఎన్.సి. రామానుజాచారి (వయొలిన్), మోహన్‌రావు (తబలా) ముత్తుస్వామి (కంజీ) ప్రకవాద్యాల వాయించారు.

రాత్రి విజయవాడ వాసులు శ్రీ కూచిభట్ల కోటేశ్వరరావు భక్తరామదాసు, హరికథా కాలక్షేపం చేశారు

మదనపలి పంచాయతీని పురపాలక సంఘంగా మార్చి, చంద్రగిరి డివిజనులు పంచాయతి అధికారిని ప్రత్యేకాధికారిగా నియమించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

పొన్నూరులో మాతృపూజ

పొన్నూరు, ఏప్రిల్ 2

"జిన్నెళ్లమూడి అమ్మ"అని అబాలగోపాలం అహరహము స్తుతించే శ్రీమతి అనసూయాదేవి గత ఆదివారం యిక్కడకు విచ్చేసిన సందర్భములో చుట్టుపట్ల గ్రామాలనుండి ప్రజలు తండోపతండములుగావచ్చి "అమ్మ" దర్శనం చేసుకొన్నారు.

శ్రీ అధరావురావు శేషగిరిరావు గారి యింటివద్ద "అమ్మ"కు మంగళ స్నానాలు. కుంకుమపూజలు జరిగాయి. సాయంత్రం 30జతల ఎడ్లు పూన్చిన బండిమీద "అమ్మ" ను ఆసీనులగావించి పురవీధులవెంట ఊరేగించారు. అన్నిప్రాంతముల నుండి ప్రజలు దాదాపు 10వేలమంది యీ ఉత్సవంలో పాల్గొన్నారు అతిథులకు శ్రీ శేషగిరిరావుగారి ఇంటిలో భోజనాదు పాయాలు యేర్పాటైనాయి.

శ్రీమతి పి సుబ్బులక్ష్మి "అమ్మ"ను స్తుతిస్తూ పాటకచేరి చేశారు.

దేవాలయ వార్షికోత్సవాలు

(స్వకీయ విలేకరి)

పొన్నూరు, ఏప్రిల్ 2

దేవాలయశాఖ కమిషనరు అదేశాల ననుసరించి, శ్రీ భావనారాయణ స్వామివారి దేవస్థానం "వార్షికోత్సవాలు" జరిగాయి. శ్రీరామనవమి పర్వదినమున శ్రీ భావనారాయణ స్వామికి, రాజ్యలక్ష్మీఅమ్మ శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామివారలకు ఉదయం సహస్రనామార్చన, కుంకుమపూజ, బిల్వార్చనలు జరిగాయి అనంతరం పానకం వడపప్పు, విశేష భోగములు భక్తులకు పంచిపెట్టారు రాత్రి, భజన కాలక్షేపము జరిగింది

ఇప్పటి ముదుకుదురు నండూరు, నిడుబ్రోలు, పల్లభరావువాలెం, నాగులపాలెం శైవ, వైష్ణవాలయాలలో అభిషేకములు సహస్రనామార్చనలు వేదపారాయణములు జరిగినాయి.

మహారుద్రాభిషేకం

(స్వకీయ విలేకరి)

పొన్నూరు, ఏప్రిల్ 2

మార్చి17వతేదీనుండి దేశకళ్యాణం సుభిక్షంకొరకు పొన్నూరు శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామివారి సన్నిధిలో శ్రీ శ్రీ సదానంద భారతీ స్వాముల వారుచేయుచున "మహారుద్రాభిషేకం" మార్చి 29 రాత్రితో సమాప్తిచెందినది యీ క్రతువుకు 16మంది ఋత్విక్కులు వేదపఠనం చేయుచున్నారు. స్థానిక పి డబ్ల్యు డి సెక్షన్ ఆఫీసరు శ్రీ వి. సుందరరామయ్యగారు సమస్తయేర్పాట్లుచేశారు రుద్రాభిషేకానంతరం హోమం, పూర్ణాహుతి జరిగినది

మే నెల 4వ తేదీ వైశాఖ బహుళ చవితి గురువారం శ్రీశైల భ్రమరాంబికాదేవి అమ్మవారి ఆలయములో "శ్రీ చక్రం" ప్రతిష్ఠించేందుకు యీ స్వాములవారు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు. విరాళాలు, వస్తు సామగ్రి పోగుచేయుచున్నారు.

మునిసిపల్ మార్కెటింగ్ సొసైటీ ఎన్నికవాయిదా

నిడుబ్రోలు, ఏప్రిల్ 2

సకాలంలో తగినంత మంది సభ్యులు సమావేశంలో పాల్గొనలేకపోయిన కారణాన గత 29 వ తేది జరుగవలసిన మునిసిపల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఎన్నికలు వాయిదా పడినాయి ఈ సొసైటీలో 2570 మంది సభ్యులు వున్నారు. దాదాపు 900 మంది సమావేశంలో పాల్గొనేందుకు వచ్చినా సకాలంలో 672 మంది మాత్రమే హాజరు పుస్తకంలో సంతకం చెయ్యగల్గారు. అందువల ఎన్నికవాయిదా పడింది శ్రీ రావిపాటి అంజనేయులు అధ్యక్షులుగా పనిచేస్తున్న బోర్డు ఆఫ్ మేనేజిమెంటు పదవీకాలం నిన్నటితో పూర్తయింది,

ఇండ్లపన్ను హెచ్చింపుపట్ల మండల కాంగ్రెస్ నిరసన

తిరుపతి, ఏప్రిల్ 2

తిరుపతి పట్టణంలో ఇంధ్రపన్ను హెచ్చింపుపట తమ తీవ్ర నిరసనను తెలుపుతూ ఈ మధ్య సమావేశమైన తిరుపతి మండల కాంగ్రెసు సంఘం తీర్మానించింది. సమావేశానికి మండల కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ ఎ మునుస్వామి అధ్యక్షత వహించారు.

మహబూబా బాదులో రెండు లక్షల పొదుపు

మహబూబాబాదు, ఏప్రిల్ 2

మొన్నటితో ఆఖరైన ఆర్థిక సంవత్సరంలో పొదుపు ఉద్యమానికి మొత్తం రెండు లక్షల రూపాయలు వసూలైనట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది మార్చి నెలలోనే ఇందులో లక్షరూపాయల వరకూ వసూలు చేశారు.

విజయవాడ వైద్య సంఘం

విజయవాడ, ఏప్రిల్ 2

విజయవాడ వైద్య సంఘం కార్యనిర్వాహక వర్గం యీ మధ్య సమావేశమై విజయవాడలో నీటి ఎద్దడిని సత్వరం తొలగించాలనిప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

సంఘం అధ్యక్షులు డాకర్ టి వి ఎస్ చలపతిరావు అధ్యక్షత వహించారు

రోటరీ క్లబ్బు

రాజమండ్రి, ఏప్రిల్ 2

రాజమండ్రి రోటరీ క్లబ్బువారు ప్రపంచ సౌహార్దతా వారోత్సవం మార్చి 29 సాయంత్రం శ్రీనివాస్‌లో తమ అధ్యక్షులైన శ్రీ వైశ్రా వెంకటరాజు అధ్యక్షతను జరిపారు వేర్వేరు ప్రముఖ దేశాల ప్రతినిధులుగా ప్రపంచ శ్రేయస్సుకు తమ తమ దేశాలు ఐక్యరాజ్యసమితి ద్వారా చేస్తూ వున్నశ్రమిని పలువురు విద్యాధికులు వెల్లడించారు. వక్తలు. శ్రీయుతులు మిద్దూరి శివరామకృష్ణయ్య (అమెరికా సం॥ రా॥) పింగళి వెంకట్రామయ్య - రెవరెండ్ ఐ ఎమ్కెలియోరీ (భారతదేశం) రఫీ యుద్దీన్ అహమ్మద్ (యు యస్ యస్ ఆర్), ఐ, పి చలపతిరావు (అరబ్ రిపబ్లిక్) దామెర్ల వెంకటరావు (కాంగో), వాడేవు బాపిరాజు (యుగోస్లేవియం.)

గుంటూరులో అఫిషియల్ రిసీవరు

వెంకటేశ్వర్రావు నియామకం

హైదరాబాద్, ఏప్రిల్ 1

గుంటూరులో అడ్వకేట్‌గా పని చేస్తున్న శ్రీ కొండూరి వెంకటేశ్వరరావును అఫిషియల్ రిసీవరుగా గుంటూరులో నియమిస్తూ గవర్నరు ఉత్తరువులు జారీ చేశారు. వారి పదవిలో రెండేండ్లు ఉంటారు.

పశ్చిమ గోదావరిలో 25 లక్షల సర్టిఫికెట్ల అమ్మకం

ఏలూరు, ఏప్రిల్ 1

జాతీయ పొదుపు ఉద్యమ సందర్భంలో జిల్లా కలెక్టర్ శ్రీ సర్దార్ ఖాన్ తీసుకున్న శ్రద్ధాసక్తుల వల్ల పశ్చిమ గోదావరి జిల్లాలో ఇప్పటికి 25 లక్షల రూపాయల సేవింగ్ సర్టిఫికేట్లు అమ్మడం జరిగినది జాయింట్ కలెక్టర్ శ్రీ జగన్నాథాచారి, శ్రీయుతులు యమ్. వి. నరసింహారావు శ్రీ ప్రకాశరావు తదితర ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పనిచేస్తున్నారు ఈ మార్చిలోగా కనీసం 30 లక్షలైనా అమ్మకం చూపాలని ప్రయత్నిస్తున్నారు.

(స్వ. వి.)

పారిశ్రామిక ఉత్పత్తులలో లక్ష్యాల అధిగమనం

కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ వార్షిక నివేదిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

పారిశ్రామిక ఉత్పత్తులు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ఆఖరు సంవత్సరంలో విదేశ మారకద్రవ్యం ఇబ్బందులున్నప్పటికీ, అనేక రంగాలలో ప్రణాళికా లక్ష్యాలను మించినాయని కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ 1960–61 వవార్షికనివేదికలో వెల్లడించబడింది ప్రభుత్వ, ప్రయివేటు రంగాలు రెండింటిలోనూ అనేక కొత్తఅభివృద్ధిపథకాలు ప్రారంభించబడినవనీ యంత్రనిర్మాణ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వబడినదనికూడా ఆ నివేదికలో పేర్కొన్నారు.

ఆ నివేదికలో ఇంకా ఇలావుంది 1960వ సంవత్సరం మొదటి 11 నెలలలోనూ ఉత్పత్తుల నెలసరి సూచీలు 168 కి పెరిగాయి. 1959 లోని మొదటి 11 నెలల్లో ఆ సూచీలు 150 దగ్గర వున్నాయి 1951 నుంచీ పరిశ్రమలలో కానవచ్చిన విస్తృత ఆర్థిక పురోభివృద్ధిని ఆ సూచీలు పూర్తిగా ప్రతిబింబింపచేయనిమాట నిజమే దాదాపుగా అన్ని పరిశ్రమలూ యీ అభివృద్ధికి తోడ్పడ్డాయి ఈ క్రిందివాటి ఉత్పత్తి పెరిగింది. డీసెల్ ఇంజన్లు, యంత్రపు పనిముట్లు, పంచదార ఫాక్టరీల పరికరాలు, మోటారుకార్లు, సిమెంటు, విద్యుచ్ఛక్తి పంకాలు, బాల్‌బేరింగులు, కుట్టుమిషన్‌లు, బైసికిల్ టైర్లు, ట్యూబులు, గంధకి కాస్టుము, సోడాఆష్ మనం విదేశాల మీద ఎక్కువగా ఆధారపడుతూ డిగుమతి చేసుకుంటున్న అనేక రకాల పారిశ్రామిక యంత్రాల దేశీయ ఉత్పత్తి పెరిగింది. అవి ఇవి: యంత్రపు పనిముట్లు, తేయాకు ప్రాసెసింగు యంత్రాలు, నూలు వస్త్రాలు, పెయింట్లు, వార్నీషులు, అమోనియం సల్ఫేటు, మాత్రం అంత ఎక్కువగా అభివృద్ధి చెందలేదు సమీక్షా సంవత్సరంలో పారిశ్రామిక వేత్తలు అధిక ఉత్సాహాన్ని ప్రదర్శించి వివిధరకాలను సరుకులను ఉత్పత్తిచేయడం, కొత్త పరిశ్రమలను స్థాపించడం జరిగింది. హైడ్రోనల్టేటు, శిపవులకు పనికివచ్చే గడ్డపాలు, గాజు ఇను రెటర్లు భారతదేశంలో తొలి సారిగా ఉత్పత్తి చెయడం ప్రారంభమైనది.

పారిశ్రామిక ఉత్పత్తి

భారతదేశం ప్రస్తుతం 1,50,000 టన్నుల ఉక్కుసామగ్రిని, 50 224 టన్నుల ఉక్కుపంపులు, గొట్టాలనూ, 5 008 రైల్వే వేగగనులను తయారు చేస్తున్నది తయారీ యంత్రాలు, పరికరాల విషయంలో 1960 లో పంచదార మిల్లుల యంత్రాలతో సహా 33 22 కోట్ల రూపాయల విలువగల సామగ్రి తయారైనది. రూ. 2 కోట్లు విలువగల జనపనార మిల్లుల యంత్రాలు, రు 2 కోట్ల విలువగల వ్యవసాయపనిముట్లు, రు 5 7 కోట్ల విలువగల యంత్రపు పనిముట్లు, 52 013 డీసెల్ ఇంజన్లు, 51 668 మోటారుకార్లు,29,5233 కుట్టుమిషను 6,78,200 హార్సుపవర్‌గల విద్యుచ్ఛక్తి మోటార్లు, 1129400 కె వి ఎ విద్యుచ్ఛక్తిట్రాన్సుఫార్మర్లు ఉత్పత్తి అయాయి ఉక్కుసరఫరా పెరిగిన కొద్ది ఇంజనీరింగు పరిశ్రమల ఉత్పత్తులు పెరుగుతాయి ఇంతేగాక

10 057 టన్నుల అల్యూమినియం 8 830 టన్నులరాగి 97 541 టన్నుల ఇనుముకలియనిమేంగనీసు, కొంతసీసం, ఆంటిమనీకూడా ఉత్పత్తి అవుతున్నాయి. గంధకకామం అమోలియం కోరైడ్, సోడాఆష్, పెన్సిలిన్, యీ ఫ్యాక్టరీల ఉత్పత్తి కింద తేటికంటె పెరిగింది.

ప్రభుత్వరంగంలోని ప్రాజెక్టుల అభివృద్ధి

భోపాల్‌లోని భారీ విద్యుచ్ఛక్తి పరికరాల సంస ఫ్యాక్టరీల నిర్మాణంలోనూ, వసతివాడల నిర్మాణంలోను పురోభివృద్ధిని సాధించింది. నిర్ణీతగడువు మేరకు ఆ ఫ్యాక్టరీ 1960 జూలై 1వ తేదీన పరిమితి మొత్తంలో ఉత్పత్తిని ప్రారంభించింది. 1960 జూలై నుంచి 1662 మార్చి వరకూ నిర్ణయించిన ఉత్పత్తి కార్యక్రమం మేరకు స్విచ్ గేర్లు, కంట్రోలుగేర్లు, ట్రాన్సుఫార్మర్లు కెపాసిటర్లు, వెల్డింగుపెట్టె ఉత్పత్తి గాగలవు. 1962 మార్చి ఆఖరునాటికి రు. 35 కోట్లు విలువగల సామగ్రి తయారు కాగలదని ప్రస్తుతఅంచనా. భారీ విద్యుచ్ఛక్తి పరికరాల ఫ్యాక్టరీ హైప్రెషర్ బాయిలర్ల ఫ్యాక్టరీలకు భారీ విద్యుచ్ఛక్తి పరికరాలను జెకోస్లావేకియా సహాయంతో తయారుచేయడానికి నిర్ణయించబడింది. రష్యా సహాయంతో భారీ విద్యుచ్ఛక్తి పరికరాల ఉత్పత్తికి మరొక ప్రాజెక్టును ప్రారంభించడానికి నిర్ణయించారు.

ప్రభుత్వరంగంలో భారీయంత్రాల ఫ్యాక్టరీ ఫౌండ్రీల ప్రాజెక్టు, బొగ్గుగనుల యంత్రాల ప్రాజెక్టు, భారీ యంత్రాల ఫ్యాక్టరీలు పూర్తికావడంతో యంత్రాల ఉత్పత్తిశక్తి దేశంలో పెరుగుతుంది. భారీ యంత్రాల ఫ్యాక్టరీ బొగ్గుగని యంత్రాల ఫ్యాక్టరీ తాలూకు ప్రాజెక్టు నివేదికలు రష్యా తయారు చేయడం వాటిని ఆమోదించడం జరిగింది. భారీస్టీల్సు, పాత్రల ఫ్యాక్టరీ, భారీ నిర్మాణాల ఫ్యాక్టరీ, దృఢాత్మ పరికరాల ఫ్యాక్టరీలసాపన కృషిచాలవరకు ముందుకు సాగింది మొదటి రెండుప్రాజెక్టులకుప్రాజెక్టునివేదికలు పూర్తయి సంప్రదింపులదశలోవున్నాయి. హిందూస్థాన్‌యంత్రపుపనిముట్ల ఫ్యాక్టరీ విస్తరణ కృషి కొనసాగుతున్నది. జపాను సాంకేతిక సహాయంలో చేరి గడియారాల ఉత్పత్తిని నిర్వహించే బాధ్యత హిందూస్థాన్ యంత్రపు పనిముట్ల ఫ్యాక్టరీకి అప్పగించబడింది.

స్థానికపదిక రసాయనాలు

మందులు, రంగులు, ఫ్లాసిక్సు తయారీలో వుపయోగించే మూల రసాయనికాలు, ఇతర వస్తువులు దేశంలో తయారు చేయడానికి హిందూస్థాన్ మూల రసాయనికాల కంపెనీ లిమిటెడ్ సాపనలో తాలిచర్య ప్రారంభమైనది. ఇటీవలే నమోదు కాబడిన హిందూస్థాన్ ఫొటో ఫిల్ము ఉత్పత్తి కంపెనీ లిమిటెడ్ సినిమా పరిశ్రమకు అవసరమైన ముడిఫిల్ములను, ఫొటాగ్రాఫిక్ పేపర్లను, ఎక్సరే ఫిల్ములను ఒక ప్రెంచిసంస సాంకేతిక సహకారంలో తయారు చేయగలరు ఈ ఫ్యాక్టరీ 1962 డిసెంబరు నాటికి పని ప్రారంభిస్తుంది.

రసాయనికి ఎరువుల విషయంలో విస్తరణ కృషి ప్రశంశనీయంగా కొనసాగుతున్నది. సిందీ, నాంగల్, ట్రాంబేలలోని రసాయనిక ఎరువుల ఫాక్టరీలు గాక నామరూప్ (అస్సాం) కొత్తగూడెం (ఆంధ్రప్రదేశ్), గోరఖ్‌పూర్ (ఉత్తరప్రదేశ్) లలో కొత్త ఫ్యాక్టరీలు సాపించబడగలవు పూనుమూన్‌నగర్ (రాజసాన్) విశాఖపట్టణంమధ్యప్రదేశ్‌లలో ప్రయివేటు రంగంలో రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలు నెలకొల్పబడగలవు ప్రభుత్వ రంగంలోని ప్రాజెక్టులు ప్రయివేటు రంగంలోని ప్రాజెక్టులకు ప్రోత్సాహాన్ని యివ్వగల ప్రభుత్వ రంగంలోని ఉక్కు ఫ్యాక్టరీల నిర్మాణం పూర్తికావడంతోటే ప్రయివేటు రంగంలోని ఇంజనీరింగు పరిశ్రమలుకూడా అభివృద్ధిచెందగలవు. రసాయనిక పరిశ్రమలు, మందుల పరిశ్రమలు కూడా ఇకముందు ముడి సరుకులకోసం విదేశాలమీద ఎక్కువగా ఆధారపడనవసరంలేదు.

విదేశ వ్యాపారం

సమీక్షా సంవత్సరంలో ఎగుమతులు బాగా పెరిగాయి 1960 లోని ఎగుమతుల విలువ రు 636 కోట్లు ఆ మొత్తం 1959 లోని మొత్తం కంటె 16 కోట్లు ఎక్కువ. జనపనార ఉత్పత్తులు, సుగంధద్రవ్యాలు, ఇనుము, జీడిగింజలు, అత్యవసరంకాని శాకతైలాలు, ప్రత్తి ఉత్పత్తులు, రద్దు ఇనుము, ఉక్కు, రెజినోలు, మేంగనీసు ఖనిజం పొగాకు ఎగుమతులు పెరిగాయి ఎగుమతులద్వారా లభించిన ఆదాయం పెరుగుదలకు వస్తువుల ధరల పెరుగుదల కొంతవరకూ కారణం, అయితే తేయాకు, ముడిపత్తి, పంచదార, రద్దుపత్తి, రద్దు ఉన్ని, చేపలు, చేపల ఉత్పత్తుల ఎగుమతులు తగ్గాయి.

1960 లో దిగుమతుల మొత్తం విలువ రు. 1000 కోట్లు. 1959 లోని దిగుమతుల మొత్తం విలువ రు 940 కోట్లు. పెద్దమొత్తాలలో దిగుమతి చేసుకున్నవి ముడిపత్తి. ముడి జనపనార యంత్రాల దిగుమతి పెరుగుదల రు. 22 కోట్లు. రసాయనిక పరికరాలు, లోహపు ఉత్పత్తులు, రసాయనిక ఎరువుల దిగుమతితగ్గింది ఎగుమతులు విలువకంటె దిగుమతుల విలువ పెరిగినందున వాణిజ్యం యొక్క తరుగు పెరిగింది.

1960-61 లోని దిగుమతి విధానం ఇంచుమించుగా అంతకు ముందు సంవత్సరంపలెనే వున్నది విదేశ మారకపుయిబ్బందులదృష్ట్యా దిగుమతి విధానం కడు జాగ్రత్తతో రూపొందబడింది. ముడి సరుకులు, విడిభాగాలు, పనిముట్లు, యంత్రాల వంటి వాటి దిగుమతికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వబడింది.

వాణిజ్యం ఒప్పందాలు

జోర్డన్, ట్యూనిసియా, మొరాక్కో, పాకిస్తాన్, నేపాల్, చిలీలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చు కోబడ్డాయి కమ్యూనిస్టు దేశాలతో 1959 లో కొత్తవాణిజ్య విధానం కుదుర్చుకున్న తర్వాత ఆ దేశాలలోమన వాణిజ్యం చెప్పకోదగినంత పెరిగింది. కొత్త ఏర్పాట్ల రీత్యా ఆ దేశాలతో వర్తకం రూపాయలలోనూ, సమపద్ధతిలోనూ కొనసాగుతోంది. పశ్చిమ యూరోపియన్ దేశాలలో మన వ్యాపారం సమానంగా లేకపోవడం ఆందోళన కరంగానే వున్నది. కనీసం కొన్ని అంశలనైనా తొలగించాలని ఆ దేశాలను కోరడం జరిగింది. సమీక్షా సంవత్సరంలో అనేక దేశాల నుంచి వర్తక ప్రతినిధి వర్గాలు భారతదేశంలో పర్యటించాయి

చిన్నతరహా పరిశ్రమలు, గ్రామ పరిశ్రమలు

చిన్న తరహా పరిశ్రమలు అభివృద్ధిపట్ల ప్రభుత్వం ఎప్పటివలెనే ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నది. ద్వితీయ ప్రణాళికా కాలంలో 120 పారిశ్రామిక వాడల సాపనకు నిర్ణయించడం జరిగింది అవి నిర్మాణదశలో వున్నాయి చిన్నతరహా పరిశ్రమలకు వాణిజ్య బ్యాంకులుయిచ్చే ఋణాలు సందర్భంలో పరపతి హామీ పథకం ప్రవేశ పెట్టబడింది.

కంపెనీల సవరణ బిల్లు పార్లమెంటు ఉభయ సభలుఆమోదించిన మీదట 1960 డిసెంబరు 28 వ తేదీన రాష్ట్రపతి ఆమోదం లభించడంతోటే అమలులోకి వచ్చింది

1960 మొదటి 10 నెలలలోనూ కంపెనీల చట్టం ఉల్లంఘనలకు 1009 కంపెనీలపై వివిధ న్యాయస్థానాలలోనూ 6588 ప్రాసిక్యూషన్లు దాఖలు చేయబడ్డాయి ప్రాసిక్యూషన్ల సంఖ్య పెరుగుదల కంపెనీల చట్టం నిర్వహణ సిబ్బందీ ఎక్కువ మరుకుగా పనిచేస్తుందనడానికి నిదర్శనం.

బాపట్లలో పన్నులపెంపు

:(o):

పౌరసభలో నిరసన

బాపట్ల, ఏప్రిల్ 2

బాపట్ల పురపాలక సంఘానికి చెందిన "పదింపు అధికారి" సూచనల ప్రకారం పన్నులు పెంచటం తగదనీ, పన్నులు పెంపు విషయంలో ఆ అధికారి శిఫారసులను పురపాలక సంఘం ఆమోదించరాదనీ కోరుతూ బాపట్లలోని పన్ను చెల్లింపుదార్లు మున్సిపల్ పార్కులో బహిరంగసభ జరిపి, ఆ సభలో ఒక తీర్మానం గావించారు.

ఈ సభకు శ్రీ బి నారాయణరావు అధ్యక్షత వహించారు. సభలో శ్రీయుతులు బి. యల్ నారాయణరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ నోరి సుబ్రహ్మణ్యశాస్త్రి, స్వతంత్ర పార్టీ కార్యదర్శి శ్రీ వి. సీతారామారావు డాక్టర్ పి. సాంబశివరావు యస్. మురళీధరరావు, నాళం రామచంద్రరావు, యస్. పార్థసారథి గారలు పన్నుల పెంపు విధానాన్ని విమర్శిస్తూ ప్రసంగించారు.

బార్ అసోసియేషన్

బాపట్ల, ఏప్రిల్ 1

బాపట్ల బార్ అసోసియేషన్‌కు శ్రీ నోరి సుబ్రహ్మణ్యశాస్త్రి గారు అధ్

నాగార్జునసాగరు ప్రాజెక్టు కార్మికుల కడగండ్లు

—:(o):—

ప్రభుత్వం సత్వర చర్య తీసుకొనక పోతే పరిస్థితులు విషమించవచ్చునని హెచ్చరిక

—:(o):—

పబ్లిక్ వర్క్సు మంత్రి వద్దకు కార్మిక నాయకుల రాయబారం

హైదరాబాద్, ఏప్రిల్ 2

నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై కార్మికుల, కార్మిక సంఘాల రాయబార వర్గం ఒకటి నిన్న పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును కలుసుకొని ప్రాజెక్టు కార్మికుల ఇబ్బందులను ఆయనకు వివరిస్తూ ఒక విజ్ఞాపనపత్రాన్ని సమర్పించారు.

ఈ రాయబార వర్గంలో శాసన సభ్యుడు శ్రీ బి దర్మభిక్షం, పరం ధామయ్య, పి. లక్ష్మీ దాసులు ఉన్నారు.

ఇదివరకు అనేకసార్లు నిరసన ప్రదర్శనలు చేసినప్పటికి ప్రభుత్వం కార్మికుల సమస్యలపట్ల శ్రద్ధవహించడం లేదని, ప్రాజెక్టు అధికారు కార్మికులలో కక్షలను ప్రేరేపించడంలో వహిస్తున్న శ్రద్ధాసక్తులు వారి సమస్యలపట్ల చూపడంలేదనీ, కార్మికుల నిరాశా నిస్పృహలకు లోనై ఉన్నారనీ, ఏకణాన్నయినా వారు తీవ్ర చర్యలకు దిగితే దానికి ప్రభుత్వమూ, ప్రాజెక్టు అధికారులలే బాధ్యత వహించాలని వీరు మంత్రిగారికి విన్నవించారు. కార్మికుల న్యాయమైన కోర్కెలను మన్నించి ప్రభుత్వం వెంటనే ఈ విషయమై తగు చర్యలు తీసుకోక పోతే పరిస్థితులు విషమించే ప్రమాదం ఉన్నదని వీరు హెచ్చరించారు.

ఈ దిగువ కోర్కెలను వీరు పేర్కొన్నారు

1. శాశ్వత, తాత్కాలిక ఉద్యోగులుగా కార్మికులందరినీ రెండు వర్గాలుగా విభజించాలి. అరువెల్లకు మించి ఉద్యోగంలో ఉన్నవారి నందరినీ శాశ్వత ఉద్యోగులుగా వర్గీకరించాలి. అత్యవసరమైన పరిస్థితి వచ్చి అనివార్య కారణాలవల్ల కార్మికులను తొలగించవలసివస్తే తాత్కాలిక కార్మికులనే తొలగించాలి సంవత్సరం సర్వీసుకు నెలజీతంచొప్పున ప్రతి కార్మికునికీ తొలగింపు నష్ట పరిహారం ఇవ్వాలి. నోటీసు ఇవ్వకుండా తొలగించినప్పుడు మరో నెల జీతం అదనంగా ఇవ్వాలి.

(2) కార్మికులందరికీ అద్దెలేకుండా శాశ్వత గృహావసతి కల్పించాలి. కార్మికులందరికీ మందులూ, ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలి. పక్కా భార్టుడు కార్మికులకోసం సర్వవిధ సాంస్కృతిక సౌకర్యాలుగలక్లబ్బును ఏర్పాటుచేయాలి. పని క్షేత్రానికి రామాపోసూ ఇలాంటి కార్మికులకు వానుల సౌకర్యం కల్పించాలి.

(3) కంట్రాక్టర్లక్రింద, శాఖల క్రింద పనిచేస్తున్న కార్మికులందరి వేతనాల చెల్లింపులు, వారం వారం వేతనాలు, ప్రాథమిక సౌకర్యాలు మొదలగు కార్మిక సమస్యలన్నింటికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి.

ఆ సక్కట్ కొలతలు మొదలైన ప్రాజెక్టు పథకాలన్నింటినీ కలిపి ప్రాజెక్టు స్థాయిలో సంయుక్త సాధారస్య సంఘం ఉండాలి. ఇందులో అధికారులు, కాంట్రాక్టర్లతోబాటు కార్మికుల, ఎస్ జి. ఓ ల ఉద్యోగుల బంట్రోతుల మొదలగు ప్రాతినిధ్యం ఉండాలి.

సర్వోదయ సభలకు చురుకుగా సన్నాహాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రియల్ 2

విజయవాడకు 60 మైళ్లు దూరంలో పశ్చిమ గోదావరి జిల్లాలోని ఉంగుటూరులో జరుగనున్న 13వ అఖిలభారత సర్వోదయ సమ్మేళనమునకు ఏర్పాటు చురుకుగా సాగుతున్నాయి ఉంగుటూరు-బాదంపూడి రైలు సిక్షన్ల మధ్య మద్దాను-కలకత్తా రైలు మార్గాన్ని ఆనుకుని 60 ఎకరాల సంపలలో సర్వోదయపురం నిర్మింపబడుతోంది దేశం నలుమూలల నుంచీ వచ్చే సుమారు 6 వేల మంది ప్రతినిధులకు వసతి సౌకర్యాలకు గాను వెదురు తాటాకుతో విశాలమైన పందిళ్లు వేయడం జరుగుతోంది. ఏప్రిల్ 18 19,20 తేదీలలో జరిగే ఈ సమ్మేళనానికి శ్రీ జయప్రకాశ్‌నారాయణ అధ్యక్షత వహిస్తారు. పండిత నెహ్రూ, సర్వేపల్లి రాధాకృష్ణ, శ్రీమన్ నారాయణ, ఎస్ కె. డే. సంజీవరెడ్డి శంకరరావుదేవ్, అన్నాసాహెబ్ సహస్రబుద్ధే, నవకృష్ణచౌదరీ, దాదా దర్మాధికారి మొదలైన పెద్దలు పాల్గొంటారు. 12 వ తేదీన అఖిల భారత సర్వసేవా సంఘం కార్య నిర్వాహక వర్గ సమావేశం జరుగుతుంది 13 నుంచీ 17 వరకూ సర్వసేవా సంఘం సమావేశం జరుగుతుంది 18 19,20 మూడు రోజులూ సమ్మేళనం జరుగుతుంది ప్రధాని నెహ్రూ 18 వ తేదీ కార్యక్రమాలలో పాల్గొని ఉపన్యసిస్తారు. ఆ హాయంత్రం ప్రత్యేకమైన బహిరంగ సభలో కూడా నెహ్రూ ఉపన్యసిస్తారు సమ్మేళనం సందర్భంగానే అఖిల గ్రామ పరిశ్రమల వస్తు ప్రదర్శనం జరుగుతుంది దీనికి ఉత్తర ప్రదేశ్ మంత్రిణి శ్రీమతి సుచేతా కృపలానీ 13 వ తేదీన ప్రారంభోత్సవం జరుపుతారు. 17 వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ కన్వెన్షన్ శ్రీ యస్ కె డే, కేంద్ర ప్రభుత్వ సమాజ వికాస శాఖా మంత్రిగారి అధ్యక్షతన జరుగుతుంది దీనిని శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ ప్రారంభిస్తారు 18 వ తేదీన సుమారు 4 వేల మందితో బ్రహ్మాండమైన నూలువడుకు ప్రదర్శనం ఏర్పాటు చేయబడుతోంది.

సమ్మేళనానికి వచ్చేవారి సౌకర్యార్థం సమ్మేళనం సలాన్ని ఆనుకుని ఉంగుటూరు బాదంపూడిస్టేషన్ల మధ్య సర్వోదయపురం ప్రత్యేక రైల్వే వాలు నిర్మాణం జరుగుతోంది సమ్మేళనం రోజుల్లో అక్కడ మెయిలు, ఎక్స్‌ప్రెస్ బళ్ళతో సహా అన్ని రైళ్ళు ఆగుటకు ఏర్పాట్లు చేయబడ్డాయి అప్పుడు సర్వోదయ పురంలో ప్రత్యేక తంతి తపాల కార్యాలయం పనిచేయడం ప్రారంభించింది

సర్వోదయ పురం ముఖ ద్వారం ప్రఖ్యాత శిల్పి, చిత్రకారుడు శ్రీ అనిల్ సెన్‌గుప్త పర్యవేక్షణలో నిర్మింపబడుతోంది

వందలాది కూలీలు, శ్రమదాన మిస్తున్న గ్రామాలతో హడావిగా జరుగుచున్న ఈ నిర్మాణం అంతా 10 వ తేదీకి పూర్తి అవుతుంది.

సహకార వ్యవసాయమే దేశానికి శరణ్యం

పూనా శిక్షణ శిబిరంలో బి. ఎస్. మూర్తి ప్రకటన

పూనా, ఏప్రిల్ 2

సహకార వ్యవసాయంపట్ల వ్యతిరేకత రైతులవద్ద నుంచి గాక నగర ప్రాంతాల నుంచి వస్తున్నదన్న విషయాన్ని సభ్యులు, గ్రహించి వుంటారనీ, సహకార సేద్యంపట నిర్మాణాత్మకమైన విమర్శలు వాంఛనీయమేననీ ప్రత్యామ్నాయ సూచనలు విమర్శకులు చేయడం లేదనీ కేంద్ర సమాజ వికాస సహకార శాఖల ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి అన్నారు 1927 లోనే భారత వ్యవసాయ పద్ధతులను పరిశీలించిన బ్రిటిష్ ప్రతినిధుల బృందం భారత దేశంలో సహకార వ్యవసాయాన్ని ప్రవేశ పెట్టాలని సిఫారసు చేసిందనికూడా ఆయన తెలియజేశారు

సహకార వ్యవసాయ కార్యకర్తల 17 రోజుల పరిశీలన శిబిరం క్రిందటి రాత్రితో ముగిసింది ఆ శిబిరానికి హాజరైన వారు సహకార వ్యవసాయాన్నే రైతుల పాలిట పెన్సిధిగా జాతీయోద్యమంగా మార్చడానికి తాము కృషి చేయగలమని పునరుద్ఘాటించారు.

తృతీయ ప్రణాళికా కాలంలో దేశ వ్యాప్తంగా 3,200 సహకార వ్యవహాయి సమూనా ప్రాజెక్టులను అమలు జరుపడానికి ముందు అధికారులకు శిక్ష ఇవ్వడానికి జరిగే దేశ వ్యాప్త కృషిలో భాగంగా యీ శిబిరం నిర్వహింపబడింది.

మహారాష్ట్ర, గుజరాత్, మైసూర్, రాష్ట్రాలకు చెందిన 45 మంది కార్యకర్తలు, యీ శిబిరానికి హాజరైనారు వీరు సహకార వ్యవసాయంపై గోష్ఠులను ఏర్పాటు చేశారు. సహకార వ్యవసాయ సంఘాలను పరిశీలించారు

సహకార వ్యవసాయం పట్ల రైతులు అమితోత్సాహంతో వున్నారనీ, వారు ఆ ఉద్యమానికి నాయకత్వం వహించగలరనీ, పలువురు వెల్లడించారు

సహకార వ్యవసాయంతోపాటు పాడి, కోళ్ల పెంపకం పరిశ్రమలను గ్రామ ప్రాంతాలలో ప్రవేశపెట్టి రైతుల ఆదాయాన్ని పెంచడానికి తోడ్పడాలని గుజరాత్ సహకార ఉపమంత్రి శ్రీ కె. ఎన్. షా సూచించారు.

గోవాతో పరిమిత స్వేచ్ఛావాణిజ్యం

—:(o):—

ప్రభుత్వ విధానంపై లోక్‌సభలో ప్రధానినెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

ఇండియా, గోవాలమధ్య జరిగే వాణిజ్యంపై నిషేధాలను సడలించాలని ప్ర భుత్వం చేసిన నిర్ణయం గోవాపై ఆర్థిక ఆంక్షలు విధించాలన్న పూర్వనిర్ణయానికి విభిన్నమైనదనీ, అయినా ప్రభుత్వం గోవా విషయంలో అనుసరించే విధానంలో ఎటువంటి మార్పూ రాలేదనీ ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో వివరించారు.

శ్రీ నౌషీర్ బరూచ ప్రతిపాదించిన ఒక తీర్మానంపై ప్రసంగిస్తూ అన్ని కోణాలనుంచీ సమగ్రమైన పరిశీలనలు జరిపిన అనంతరమే నిర్బంధాలను సడలిరిచాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రధాని అన్నారు. ఈ కొత్త విధానం గోవా ప్రజలకే చాలా లాభకారియైనా మన దేశంలోని పోర్చుగల్ అధీన ప్రాంతాలన్నింటికీ వర్తిస్తుందని ఆయన అన్నారు దీని ఫలితంగా సరిహద్దులలో దొంగ రవాణా సమస్య కూడా కొంతవరకు పరిష్కారం కాగలదని ఆయన అన్నారు పోర్చుగీస్ అధికారులు కూడా భారత ప్రభుత్వం లభింపజేస్తున్న సౌకర్యాలవంటి వానిని లభింపజేయకపోతే ఆ తప్పు పూర్తిగా వారిదే కాగలదని ప్రధాని అన్నారు.

బావిలో ఉత్తరాలు పారేసిన పోస్టుమన్

—:(o):—

సెషన్స్ విచారణకు పంపుతూ మేజిస్ట్రేట్ తీర్పు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, ఏప్రిల్ 2

బట్వాడాచేయవలసిన ఉత్తరాలను బావిలో పడేసిన తపాలాబంట్రోతు జె అంథోని కేసును సికిందరాబాద్ మేజిస్ట్రేట్ శ్రీ వి లక్ష్మణ రెడ్డి సెషన్స్ విచారణకు పంపారు.

ఇటీవల ఉత్తరాలకట్ట ఒకటి పారిదర్మశాల సమీపంలోని ఒకబావిలో తేలాడుతుండగా కొందరు చూసి అధికారులకు తెలియజేశారు. అంథోని అనే బంట్రోతు ఈ ఉత్తరాలను బావిలో పడేసినట్లు, భారత్ తపాలా చట్టం ప్రకారం అతనిపై నేరం మోపబడింది.

తానేమీ నేరం చేయలేదని అంథోనీ న్యాయమూర్తితో విన్నవించుకున్నారు.

చేపోత రైతుల మహాసభ

బావట్ల, ఏప్రిల్ 2

చేపోత రైతుసంఘంవారు మార్చి 26 న సమావేశమై ఏప్రిల్ మొదటి వారంలో కర్లపాలెంలో సభజరిపి తమ ఇబ్బందులను విన్నవించుకోవాలని నిర్ణయించారు. ఈ సభ ఏర్పాటు చూడటానికి శ్రీ ఎం అంజిరెడ్డి అధ్యక్షులుగా, శ్రీ ఎస్ సుబ్బారెడ్డి కార్యదర్శిగా 17 గురు సభ్యుల కార్యనిర్వాహక సంఘాన్ని ఎన్నుకున్నారు.

సభకు శ్రీయుతులు కాసు బ్రహ్మానందరెడ్డి, పి, వి. జి రాజు, ఏ. సి సుబ్బారెడ్డి, అలపాటి వెంకటరామయ్య, దొండా నారపరెడ్డి గోవాడ పరంధామయ్య. మంతెన వెంకటరాజు ప్రభృతులను ఆహ్వానించాలని కూడా నిశ్చయించారు.

తానంచింతలలో గ్రామ సహాయక శిక్షణ శిబిరం

తానంచింతల, ఏప్రిల్ 2

దర్శి పంచాయితీ సమితి అధ్వర్యాన తానంచింతల గ్రామంలో యీ నెల 22 తేది నుండి గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం విజయవంతముగా జరిగింది. శిబిరానికి వివిధ గ్రామాల నుండి గ్రామ సహాయకులు 50 మంది శిక్షణ పొందారు వివిధ గ్రామాల ప్రజలు కొన్ని వందలమంది సభకు హాజరైనారు. శిబిర ప్రారంభోత్సవ సభ సమితి అధ్యక్షులు శ్రీ రావిపాటి మహానంద అధ్యక్షతను జరిగింది

శిబిరాన్ని ప్రారంభిస్తూ కందుకూరు డిప్యూటీ కలెక్టరు శ్రీ మహజరుల్‌ఖాన్, యిలాటి శిబిరాలద్వారా పెదలంతా శిక్షణపొంది భావి కార్యక్రమాలు జయప్రద మొనరించాలని పేర్కొన్నారు.

అధ్యక్షులు శ్రీ మహానంద, సమితిలో యిప్పటి వరకు వివిధ శాఖలకింద జరిగిన పనులను సమీక్షించారు.

జులై 1వ తేదీ నుంచి సహాయ నిరాకరణ

—:(o):—

ఆంధ్రప్రదేశ్ గ్రామాధికార్ల సంఘ నిర్ణయం

విజయవాడ, ఏప్రిల్ 2

జులై 1 లోపుగా గ్రామాధికార్ల కోర్కెలను ప్రభుత్వం తీర్చకపోతే ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామాధికార్లుప్రభుత్వంతో సహాయ నిరాకరణం చేయడానికి మొన్న జరిగిన ఆంధ్రప్రదేశ్ గ్రామాధికార్ల సంఘంలో తీర్మానించారు.

వేతనాల స్కేళ్లను ఎక్కువ చేయటం, ఉద్యోగ నిబంధనలను అభివృద్ధి పరచటం మొదలైనవి వారి కోర్కెలు

శాసనసభ్యుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి సభకధ్యక్షత వహించారు

బందరు కాస్మాపాలిటన్ క్లబ్బు నూతన కార్యవర్గం ఎన్నిక

మచిలీపట్నం, ఏప్రిల్ 2

బందరు కాస్మాపాలిటన్ క్లబ్బు సర్వసభ్య సమావేశం అదివారం ఆంధ్రాబ్యాంకు జనరల్ మేనేజరు శ్రీ టి ఆర్. భగవత్ అధ్యక్షతను జరిగి ఈ క్రిందివారిని నూతన కార్యవర్గానికి ఎన్నుకున్నారు

అధ్యక్షులు డా॥ రామ్: కె వేపా (కృష్ణా జిలా కలెక్టరు), ఉపాధ్యక్షులు, శ్రీ బి బ్రహ్మానందరావు కార్యదర్శి యం. అదినారాయణ మూర్తి నాయుడు, సంయుక్త కార్యదర్శి. శ్రీ పి వి ఆర్ కె శాస్త్రి, పాలకవర్గ సభ్యులు శ్రీయుతులు టి ఆర్. భగవత్. జి యస్ రామచంద్రరావు. తురగా వెంకటరావు, సి యల్. నరసయ్య, వి శీతారామరావు (స్వ. వి)

పోలవరంలో గిరిజన వారోత్సవాలు

ఏలూరు, ఏప్రిల్ 2

పోలవరంలో మొన్న 25 న గిరిజన వారోత్సవాలుకు జిల్లా కలెక్టరు శ్రీ సర్దార్ ఖాన్ ప్రారంభోత్సవం చేశారు అట పాటల పోటీలు, వ్యవసాయ ప్రదర్శనం, పశు ప్రదర్శనం జరిగాయి. గెలుపొందినవారికి బహుమతులు పంచి పెట్టారు. కొండ మతులవారు చాలా ఉత్సాహాన్ని ప్రదర్శించారు. వైజ్ఞానికప్రదర్శనలు కూడా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాలన్నీ స్పెషల్ ఆఫీసరు శ్రీ దామోదరరెడ్డి ఏర్పాటు చేశారు.

(స్వ. వి.)

శ్రీకాకుళం పత్రికా సంపాదకుల సమావేశం

శ్రీకాకుళం, ఏప్రిల్ 2

ఉత్తరాంధ్ర ప్రెస్ అవరణలో సంఘ అధ్యక్షులు సర్దార్ శ్రీ పాద వెంకటేశ్వరు అధ్యక్షతను మార్చి 27 న శ్రీకాకుళం సంపాదకుల సంఘం సమావేశమై భారత హోంశాఖా మంత్రి శ్రీ జి. బి పంత్ మృతికి, ప్రముఖ స్వతంత్ర పత్రికా సంపాదకులు శ్రీ కోటంరాజు రామారావు గారి విషాద మరణమునకు మిక్కిలి చింతిల్లుచూ వారి ఆత్మకు శాంతి చేకూరుగాక యని తీర్మానించారు.

బందరులో శ్రీరామ నవమి ఉత్సవాలు

మచిలీపట్నం, ఏప్రిల్ 2

బందరులో శ్రీరామ నవమి ఉత్సవాలు. శనివారం నాటినుండి వివిధ సంస్థల అధ్వర్యాన యీడేపల్లి శ్రీ భద్రాద్రి రామాలయంలోను, కొజ్జిలిపేట శ్రీ నాగేశ్వరస్వామి ఆలయంలో అతి వైభవంగా జరిగాయి అనేక వేల మంది భక్తులు వచ్చి తిలకించారు.

శ్రీ ఎ అంజనేయులు అధ్వర్యాన బందరు రైల్వే ఉద్యోగుల సంఘం వారు మూడు రోజులపాటు ఈ ఉత్సవాలు జరిపారు. పట్టణములో వర్తక సంఘముల వారు ప్రత్యేకంగా నిర్మించిన పందిళ్లలో శోభాయమానంగా ఉత్సవాలు జరుపుతున్నారు. ప్రతిరోజుల హరికథ కాలక్షేపములు, గాన సభలు మొదలైన కార్యక్రమములు జరుగుచున్నవి.

ప్రత్యేక తపాలా బిళ్లలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

స్వర్గీయ పండిట్ మోతీలాల్ నెహ్రూ శత జయంతి సందర్భంగా 1961 మే 6 వ తేదీన టాగూర్ శత జయింత్యుత్సవ సందర్భంగా 1961 మే 7 వ తేదీన ఆకాశవాణి రజతోత్సవ సందర్భంగా 1961 జూన్ 8 వ తేదీన తంతి తపాలా శాఖ ప్రత్యేక తపాలా బిళ్ళలను జారీచేస్తుంది.

కన్నపు దొంగకు ఆరు నెలలు శిక్ష

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 1

ఆలంపురం గ్రామంలో ఒక ఇంటికి కన్నం వేసి సుమారు 3 వేలు అస్తి దోరీ చేశాడనే నేరంపై వేదుల సూరన్న అనే వ్యక్తికి ఆరు నెలలు శిక్ష విధించబడింది. రు 1500 లు విలువగల ఆస్తిని ఆ వ్యక్తివద్ద స్వాధీనపరచుకున్నారు.

కాంగోలో హెమర్‌షెల్డ్ విధానం పూర్తిగా విఫలమైన దృష్ట్యా ఆయనను తొలగించాలనీ ఆయన స్థానంలో కార్యదర్శి త్యాయిన్ని నియమించాలనీ రష్యాలో గడ సూచించిన విషయం పాఠకులకు విదితమె

మానవ నాగరికతా పరిరక్షణ దృష్టితోనైనా అయుదాల పోటికి స్వస్తి చెప్పడం అవసరమని కూడా గ్రోమికో అన్నారు

కాంగో రాజకీయ స్వాతంత్ర్య ప్రాదేశిక సమగ్రతలకు భంగం కలుగరాదన్న దే రష్యా విధానమనీ. ఈ లక్ష్యంతోనే బెల్జియన్లను కాంగోనుంచి వెళ్ళగొట్టాలని పట్టు పడుతున్నదనీ ఆయన అన్నారు. పార్లమెంటు సమావేశమై తన పనిని నిర్విరోధంగా సాధించడానికి అనుకూల పరిస్థితులను కల్పించడం అవసరమని కూడా ఆయన స్పష్టం చేశారు.

సింగరేణి బొగ్గుగనుల అభివృద్ధికి విదేశ మారకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

తృతీయ ప్రణాళికా కాలంలో సింగరేణి బొగ్గుగనుల అభివృద్ధి కయ్యే వ్యయంతో విదేశ మారకపు ద్రవ్యం సుమారు 5 కోట్లు ఉండగలదని ప్రస్తుత అంచనా 1961-62వ సంవత్సరానికి కేటాయించే విషయం ప్రస్తుతం పరిశీలనలో వున్నది. కేంద్ర ఉక్కు, గనుల ఇంధన శాఖల మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు లోక్ సభలో శ్రీ డి బి విఠల్ రావు ప్రశ్నకు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో పై సమాచారాన్ని తెలియజేశారు.

లాల్‌బహదూర్‌శాస్త్రి భోపాల్ రాక

భోపాల్, ఏప్రిల్ 1

దేశ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ఈరోజు మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. ఇక్కడికి చేరుకొన్న కొద్ది సేపటి తర్వాత ఆయన హరిజన సమ్మేళనాన్ని ప్రారంభించటానికి సారంగఢ్ వెళ్ళారు.

విష్ణు ప్రియకు రోటరీ బహుమతి

బరంపూరు, ఏప్రిల్ 2

ఇటీవల ఇక్కడ, నీటి ప్రమాదం నుండి ముగ్గురు స్త్రీలను రక్షించిన 14 సంవత్సరాల బాలిక కుమారి విష్ణుప్రియ ధైర్య సాహసాలను ప్రశంసిస్తూ స్థానిక రోటరీక్లబ్ గత సోమవారంనాడు బంగారు పతకాన్ని బహూకరించింది.

శ్రీ శంకరజయంతి

సికిందరాబాదు, ఏప్రిల్, 2

శ్రీమత్ జగద్గురు శంకరాచార్య స్వాములవారి జయంత్యుత్సవములు ఏప్రిల్ 16 నుంచి 20 వరకు శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవాలయం, అప్పలమందలో జరుగుతాయి.

నిత్యము ఉదయం రుద్రాభిషేకము, త్రికాల సహస్ర నామార్చనలు, మహాభాష్యకాలక్షేపము మొదలైన కార్యక్రమములు జరుగుతాయి.

పెదముత్తేవి ప్రాచ్య ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

మచిలీపట్నం, ఏప్రిల్ 1

దివితాలూకాలోని పెదముత్తేవిలో శ్రీ లక్ష్మీపతి స్వామి విద్యావిహార ప్రాచ్య ఉన్నత పాఠశాల ద్వితీయ వార్షికోత్సవము నిన్న, శ్రీ బిట్టా బాలకృష్ణశాస్త్రి అధ్యక్షతను జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యస్. రావెళ్ల సాంవత్సరిక నివేదిక సమర్పిస్తూ, బాలికలతో సహా 180 మంది విద్యార్థులు నాల్గుతరగతులలో విద్య నభ్యసిస్తున్నారని అన్నారు.

శ్రీ శాస్త్రిగారు తమ అధ్యక్షోపన్యాసములో దేవాలయాధికారులు ఈ పాఠశాలను ఉత్తమాశయాలలో నిర్వహిస్తున్నందుకు, పురాతన సంస్కృతిని పోషిస్తున్నందుకు కొనియాడారు. సంస్కృతభాష అన్నిప్రాచీన భాషలకు మాతృకయనీ, భారతీయ కళలకూ, సంస్కృతికి నిధియనీ, నూతన భారతయువకులలో నైతిక విలువలను పెంపొందించుటకు సంస్కృతభాష ప్రధానమైన విషయముగా వుండాలనీ సూచించారు. ఎక్కువ ఆదాయముగల దేవాలయములు ప్రాచ్య భాషల పాఠశాలలను పెంపుచేయుటకు కృషి చేయాలనీ, ప్రాక్పశ్చిమ దేశాలలోని విశ్వవిద్యాలయాలలో "ఇండాలజీ" కోర్సులను ప్రారంభించవలసిన అవసరం ఉందనీ అన్నారు.

పాఠశాలసాపకులు శ్రీ శ్రీసీతారామ యతీంద్రులు వారు ప్రసంగిస్తూ, విద్యార్థులు మన ప్రాచీన గ్రంథాలలోని విధులను గురించి ఎక్కువగా తెలుసుకోవాలని అన్నారు. తరువాత వారు విద్యార్థులకు బహుమతులను పంచిపెట్టారు

తరువాత పెదకళ్ళేపలి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. రామకృష్ణారావు పాఠశాలలో ప్రాచ్యభాషల వుపయోగములను గూర్చి ప్రసంగించారు

శ్రీ నైబుచ్చయవందనసమర్పణ చేశారు. (స్వ.వి.)

గుంటూరులో పన్నుల అఫీళ్లు

హైదరాబాద్, ఏప్రిల్ 1

గుంటూరులో పన్నుల అప్పీళ్లను విచారించేందుకు పురపాలక సంఘానికి ఒక ప్రత్యేక అధికారిని నిబ్బందిని ప్రభుత్వం నియమించింది

ఏజెన్సీ ప్రాంతాలవారికి తంతి సౌకర్యాలు

భద్రాచలం, ఏప్రిల్ 2

ఏజన్సీలోని లోపలి ప్రాంతాలలో నివసించే ప్రజలకు తంతి సౌకర్యాలు కల్పించే నిమిత్తం, వీరరాచంద్రావురంవద్దను, చింతూరు వద్దను, ఫోనోగ్రాం కేంద్రాలు ప్రారంభం చేశారు.

కాంగోకు మరి 2301 మంది భారత సైనికుల ప్రయాణం

బొంబాయి, ఏప్రిల్ 2

కాంగో కల్లోలాన్ని అణచటానికి సమితి తరఫున వెడుతున్న 2301 మంది భారతీయ దళాలకు నేడు బొంబాయి నౌకా కేంద్రంలో వీడ్కోలిచ్చారు.

శాంతికి చిహ్నంగా ఈ దళాలు ఆకు పచ్చని దుస్తులు ధరించి, సమితి నౌకలో బొంబాయి నుంచి వెళ్ళారు.

అంతకు క్రితం మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై బి చవాన్ ఈ దళాలకు వీడ్కోలు సందేశమిస్తూ శాంతి దళాలుగా కాంగోకు వెడుతున్న వారందరు మాతృ దేశానికి కీర్తిని తేగలరని అన్నారు

లెఫ్టినెంట్ కర్నల్ హబీబీ ఈ దళాలకు నాయకత్వం వహిస్తున్నారు.

వేయి టన్నుల ఆహార పదార్థాలను, మందుగుండు సామగ్రిని వీరు తమ వెంట తీసుకవెడుతున్నారు.

అక్ట్రాయ్ వసూళ్లలో మెట్రిక్ పద్ధతి

పురపాలక సంఘ సిబ్బంది సంఘ కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 2

అక్ట్రాయ్ వసూళ్లకు మెట్రిక్ నాణాలను త్వరాలను ప్రవేశపెట్టకపోవడంవల్ల పన్నుల వసూళ్లలో సిబ్బందికి, వ్యాపారస్తులకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని హైదరాబాద్ పురపాలక సంఘ సిబ్బంది సంఘ కార్యదర్శి శ్రీ హబీబ్‌మహ్మద్ ఒక ప్రకటన చేశారు. అక్ట్రాయ్ పన్నుల వసూళ్ళు సక్రమంగా జరిగేందుకు అవరోధంగా ఉన్నాయి ఈ ఇబ్బంది త్వరలోనే తొలగిపోగలదని ఆయన ఆశించారు.

కేంద్ర సహకార బ్యాంకు ఎన్నికలు

వరంగల్ ఏప్రిల్ 1

వరంగల్ కేంద్ర సహకార బ్యాంకుకు నిన్న జరిగిన ఎన్నికలలో శ్రీ యం. హనుమంతరెడ్డి అధ్యక్షుడుగా ఎన్నికైనారు శ్రీ జి సత్యనారాయణ ఉపాధ్యక్షుడుగాను. శ్రీ వి రాఘవరెడ్డి బి కేశవరెడ్డి కార్యవర్గ సభ్యులుగాను ఎన్నికైనారు బాండ్సు నిర్వహించేందుకు శ్రీ ఆర్. లక్ష్మణరెడ్డిని ఎన్నుకొన్నారు

భద్రాచలం బహుశాఖ ఉన్నతపాఠశాల వార్షికోత్సవం

భద్రాచలం ఏప్రిల్ 2

భద్రాచలం బహుశాఖ సాధక ఉన్నతపాఠశాల 99వ వార్షికోత్సవం మార్చి 26న దేవాదాయ ధర్మాదాయ సహకార మంత్రి శ్రీ కట్టూరి చంద్రమౌళి అధ్యక్షతన జరిగింది

అధ్యాత్మిక భారతంలో విద్యావిధానం మానవోన్నతికి తోడ్పడేదిగా ఉండాలనీ, విశ్వ విద్యాలయాల్లో ప్రస్తుతం ఆంగ్ల భాషాధ్యయనం ఉన్న విద్యావిధానం మారాలని తమ అధ్యక్షోపన్యాసంలో ఆయన పేర్కొన్నారు.

అంతకు ముందు ప్రధానోపాధ్యాయుడు శ్రీ సత్యనారాయణచౌదరి మంత్రికి స్వాగతం చెప్పారు.

అల్జీరియా తిరుగుబాటుదార్ల దాడులు

ఉత్తర పారిస్ నగరంలో ముస్లిం పోలీసు మరణం

పారిస్, ఏప్రిల్ 2

నిన్నరాత్రి ఉత్తరపారిస్‌నగరంలో అల్జీరియా తిరుగుబాటుదార్లు మూడు పోలీసు కేంద్రాలపై దాడిచేశారు ఈ దాడిలో ఒక ముస్లిపోలీసు ఎరణించాడు ముగ్గురు ముస్లింపోలీసులు మరోముగ్గురు యూరోపియన్ పోలీసులు గాయపడ్డారు.

తెనాలిలో కూరగాయల మార్కెట్‌కు ప్రారంభోత్సవం

తెనాలి, ఏప్రిల్ 2

2197 గజాల స్థలంలో సుమారు రు 85 వేలుఖర్చుతో కొత్తగ నిర్మించిన కూరగాయల మార్కెట్‌కు జిల్లా కలెక్టరు శ్రీ జి వి యస్ మణి మొన్న ఉదయం ప్రారంభోత్సవం జరిపారు

కొత్తగానిర్మించినయీమార్కెట్‌లో 143 అంగళ్లు ఉన్నాయి ఇవిగాక రోడ్డువైపున 21 దుకాణాలున్నాయి వీటిమీద మొత్తం రు 37, 107లు ఏటా అద్దె రూపంలో పురపాలక సంఘానికి ఆదాయం వస్తుంది

ఈ మార్కెట్ ప్రారంభోత్సవ సభకు పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ అలపాటి వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు ఉపాధ్యక్షులు శ్రీ తవ్వా శ్రీరాములు వందన సమర్పణతో సభా కార్యక్రమం ముగిసింది.

ఋణాలకోసంపురపాలక సంఘాల అభ్యర్థన

హైదరాబాద్, ఏప్రిల్ 2

విజయవాడలో మురుగుకాల్వ పథకాన్ని కొనసాగించేందుకై పురపాలక సంఘం ప్రభుత్వంనుంచి రు 1,583 లక్షలు ఋణం కోరింది.

ఆదోని పురపాలక సంఘం నీటి సరఫరా పనులకై నలభైవేలు ఋణం కోరింది

కర్నూలు పురపాలక సంఘం నీటి పథకం కోసం లక్ష ఋణం కోరింది.

నెల్లూరు పురపాలక సంఘం ఇదే ఉద్దేశం కోసం 25 లక్షలు రుణం కోరింది.

కాంగో సమస్య పరిష్కారానికి సమాఖ్య స్థాపనే మార్గం

—:(o):—

సమితిలో అమెరికా ప్రతినిధి స్టీవెన్సన్ అభిప్రాయం

న్యూయార్కు, ఏప్రిల్ 2

కాంగోనాయకులు ఫెడరేషన్‌స్థాపనకు అంగీకరించడమొక్కటే ఆ సమస్యా పరిష్కారానికి మార్గమని సమితిలో అమెరికా రాయబారి ఎడ్లాయి స్టీవెన్సన్ బావిస్తున్నారు.

"కాంగోలో ఆర్థిక, విదేశ, సైనిక విషయాలమీద కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉండడం వంటివిచేసి, ప్రాంతీయ అధికారాలను అట్టే పెట్టుకొనీ అవిదంగా తమ వేర్వేరు కోరికలను తీర్చుకోడానికి అనువుగా ఫెడరేషన్ సాధనకు కాంగో నాయకులు అంగీకరించగలరని భావిస్తున్నాను" అన్నారాయన.

"ఇది ఎ

లావోస్‌లో వెంటనే యుద్ధ విరమణ

:(o):

అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ ఆశాభావం

వాషింగ్టన్, ఏప్రిల్ 2

లావోస్‌లో వెంటనే యుద్ధవిరమణకు ఇక బ్రిటన్, రష్యా దేశాలు కలిసి ఏర్పాటుచేయవలసి ఉంటుందని అమెరికా విదేశాంగశాఖ మంత్రి శ్రీ డీన్‌రస్క్ నేడిక్కడ అన్నారు.

లావోస్‌సమస్య పరిష్కారం విషయంలో బ్రిటిష్ ప్రతిపాదనలపట్ల రష్యా కన్పరచిన "నిర్దిష్టమైన సుముఖత్వం" దృష్ట్యా, యికముందు జరుగవలసినవర్య యిదేనని శ్రీ రస్క్ అన్నారు.

ఫ్లోరిడాలో అధ్యక్షుడు కెన్నెడీతో సంభాషించివచ్చినపిమ్మట శ్రీ రస్క్ పై అభిప్రాయాన్నిప్రకటించారు.

సోవియట్ సూచనలు

మాస్కోలో బ్రిటిష్ రాయబారికి అందజేసిన ఆలేఖ, ఇందుకు అనుగుణ్యంగా లావోస్‌లో యుద్ధవిరమణపై ఆ యా పక్షాలు ఒక అంగీకారాన్ని కుదుర్చుకోవాలని సూచిస్తున్నది

ఈలేఖ మార్చి 23వ తేదిన బ్రిటన్ పంపినలేఖకు సమాధానం తనలేఖలో బ్రిటన్ లావోస్ సమస్య పరిశీలనకు అంతర్జాతీయ సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న సోవియట్ ప్రతిపాదనను అంగీకరించటానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిపినది

అట్టువంటి సమావేశం కాంబోడియా రాజధాని నోంపెన్‌లో ఈనెల ఆరంభంలోనే జరపాలని ఇప్పుడు సోవియట్ ప్రభుత్వం సూచించినది

అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం పునరుద్ధరణకు కూడా రష్యా సుముఖతను ప్రకటించినది.. అయితే ఈ సంఘ పునరుద్ధరణ వల్ల అంతర్జాతీయ సమావేశం సాధనకు ఆటంకం కల్గరాదని మాత్రం ప్రకటించినది

సింగరేణి గనుల మేనేజింగ్ డైరెక్టర్

శ్రీ గురుస్వామి నియామకం

హైదరాబాదు ఏప్రిల్ 1

కమీషనరు రాష్ట్రలేబర్ కమీషనరు ఎస్ కె గురుస్వామిని సింగరేణి గనుల మేనేజింగ్ డైరక్టరుగా నియమించారు.

డిప్యూటి డెవలప్‌మెంటు కమీషనరు శ్రీ ఇ వి రామారెడ్డిని లేబరు కమీషనరుగా నియమించారు

మేజరు గురుస్వామికి సిడ్కో లేదా, భారత జాతీయ కార్మికసంఘం జేనీటివిందు నిచ్చింది

శ్రీ గురుస్వామి సేవలకు అభినందనలు

హైదరాబాద్, ఏప్రిల్ 2

యజమానులకు కార్మికుల మధ్య అన్యోన్యతను పెంపొందించి, గత 15 నెలలనుంచి తన విధులను అత్యంత సమర్థతతో నిర్వహించిన శ్రీ యస్ కె గురుస్వామికి కార్మిక శాఖామంత్రి శ్రీ యస్ రామచంద్రారెడ్డి ధన్యవాదాలర్పించారు.

శ్రీ గురుస్వామిని సింగరేణి బొగ్గు గనులలో మేనేజింగ్ డైరక్టరుగా నియమించినందుకు, వారిని అభినందించేందుకు తెలంగాణాశాఖ జాతీయ జ్యోడ్‌యూనియన్ కాంగ్రెస్‌కార్యదర్శి శ్రీ యం ఎ. రషీద్ న్యూ మైసూరు కెఫెలో నేటి సాయంకాలం ఒకవిందు ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంలో కార్మికశాఖా మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రసంగించారు. నూతన లేబరు కమీషనరు శ్రీ ఇ వి రాంరెడ్డి స్వాగతం చెప్పేందుకుకూడా యీ అవకాశాన్ని వినియోగించారు

శ్రీ గురుస్వామి అతిసమరతతోను, ఓర్పుతోను, చాకచక్యంతోను తన పనులను నిర్వహించటం వల్ల పారిశ్రామిక రంగంలో ప్రశాంతత ఏర్పడిందని శ్రీ యం ఎ. రషీద్ శ్రీ గురుస్వామి చేసిన సేవలను ప్రశంసిస్తూ అన్నారు.

శ్రీ యస్ కె గురుస్వామి, శ్రీ రాంరెడ్డి ఉచితరీతిని సమాధానమిచ్చారు

రోడ్డు రవాణాసంస్థ చీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసరు శ్రీయుతులు గురుప్రసాద్ హైదరాబాద్ పురపాలక సంఘము కమీషనరు శ్రీ సి యస్ శాస్త్రి శాసనసభ్యుడు శ్రీ వాసు దేవనాయక్ మున్నగువారు హాజరైనారు - శ్రీ ఎ ఆర్ వీరస్వామి వందన సమర్పణ చేశారు

(శ్రీ) బూరుల తీర్థయాత్రా సేవ

వారణాసి ఏప్రిల్ 2

కులపతి మరో 50 మంది సభ్యులతోను కాశి ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ బూరుల రామకృష్ణారావు గారు తీర్థయాత్రలు సేవిస్తూ శ్రీ రాము ని జన్మస్థలం అయోధ్యను సందర్శించి ఫైజాబాద్ మీదుగా గతరాత్రి యిక్కడకు వచ్చారు. వారు అంతర్జాతీయ పతత గృహంలో విశ్రమించారు ఇక్కడనుంచి యీ సాయంత్రమే బయలుదేరి వారంతా అలహాబాద్ వెళ్తారు.

మరి 50 ఏళ్ళలో ప్రపంచంలో నూనె లేకుండాపోయే సూచన

వియన్నా ఏప్రిల్ 2

ప్రపంచంలో నూనె, సహజ వాయువు, నిల్వలు మరో 50 సంవత్సరాలలోగా ఖర్చయి పోగలవని పశ్చిమ జర్మనీ నూనె పరిశోధకుడు ఆచార్య మల్లర్ ప్రపంచ దేశాలను హెచ్చరించారు నూనె పరిశ్రమకు సంబంధించిన సమస్యలను చర్చించటానికి ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

ఇంధనాల సరఫరా విషయమైన ఒక సమగ్ర పథకాన్ని రూపొందించేందుకై ప్రత్యేక పరిశోధన జరుగవలసి వుందని, అయితే ప్రపంచ రాజకీయాలదృష్ట్యా ఈ పరిశీలన జరుగవలసి వుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రపంచ నూనె మార్కెట్‌లో నూనె ఎన్నిక విషయమై పశ్చిమ ఐరోపా దేశాలకు ఉన్న స్వాతంత్ర్యం, ప్రపంచ రాజకీయ ప్రభావాల వల్ల దెబ్బతినే అవకాశం ఉందని కూడా ఆయన హెచ్చరించారు.

లావోస్‌లో చైనా జోక్యం

సౌవన్నఫౌమా కోరితే సంభవమని విదేశాంగమంత్రి చెన్-యీ ప్రకటన

జకార్తా, ఏప్రిల్ 2

లావోస్‌లో సీటో (ఆగ్నేసియా కూటమి) రాజ్యాలు ఏక పక్షంగా జోక్యం కలిగించుకొనేట్లయితే, చైనాచే అధికార ప్రభుత్వంగా గుర్తింపబడిన సౌవన్నఫౌమా అభ్యర్థించి నపుడు చైనా ప్రత్యక్షంగా, ఆయన ప్రభుత్వానికి అనుకూలంగా జోక్యంచేసుకోవలసి వస్తుందని చైనా విదేశాంగమంత్రి చెన్-యీ నేడిక్కడ ప్రకటించారు.

సీటో రాజ్యాలు లావోస్‌లో జోక్యం కల్గించుకోటానికి నిర్ణయించుకోడానికే నిర్ణయించుకునే పక్షంలో వారు గొప్ప తప్పిదంచేసినట్లే కాగలదన్నారు

స్వదేశానికి తిరిగి వెళ్లుతూ విమానాశ్రయంవద్ద ప్రతికావిలేకరులతో మాటలో నిన్న ప్రసంగిస్తూ, లావోస్ సరిహద్దులలో ఛాంగ్-కై-షేక్ సేనలు యింకా 7 వేలమందిదాకా వున్నారంటూ,వారిపై చర్యతీసుకోనేందుకు లావోస్‌లోగుండా తమ సైన్యాలను పంపుకోనేందుకు అనుమతించాలన్నారు.

లావోస్‌మరో కొరియాలాగా పరిణమించరాదనీ, ఆ దేశ ప్రజలనే తమ తమ సమస్యలను పరిష్కరించుకో నివ్వాలనీ చెన్ యీ అన్నారు

"లావోస్‌లో వాస్తవికంగా తటస్థ ప్రభుత్వం ఏర్పడాలనే నాఅభిమతం" అన్నారు.

ఫార్మోజానుంచి అమెరికా సప్తమ నౌకా దళమును ఉపసంహరించుకొనేదాకా, అమెరికా-చైనా సంబంధాలలో సత్పరిణామం గోచరించబోదన్నారు చైనా విషయమై అమెరికా వైఖరిలో మార్పు నాకేమీ కనిపించటం లేదన్నారు

చైనా. ఇండొనేషియా మధ్య సాన్నిహిత్యం

ఇండొనేషియాలో తన 5 రోజుల అనుభవాన్ని ప్రస్తావించి, చైనా ఇండొనేషియాల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందించేందుకు తనరాక సహకరించిందన్నారు చైనా ఉప ప్రధాని మార్షల్ చెన్-ఇ

పెకింగ్‌కు పయనమై వెళ్లుతూ, వారొక లిఖిత పూర్వాక ప్రకటనలోపై విషయాన్ని చెప్పారు ఆఫ్రేషియా ఐకమత్యాన్ని బలపరచటం ప్రపంచ శాంతి రక్షణ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం మొదలైన ప్రముఖ సమస్యలపై ఉభయ దేశాలకు సమాన అనక్తి ఉన్నదని చెన్-ఇ అన్నారు.

మిత్రత్వ ఒడంబడిక, సాంస్కృతిక సహకారం, ఉభయ ప్రభుత్వాలు కలిసి చేసిన సంయుక్త ప్రకటన మొదలైనవి యీ రెండు రాజ్యాల చరిత్రలో కొత్త దశను ప్రారంభించాయన్నారు

ఇండొనేషియా అపూర్వ ప్రణాళిక విజయం కావాలనీ వాంఛిస్తు ఇండోనేషియన్లను స్వాధీనం చేసుకోనటంలో ఆ దేశం సఫలం కావాలని ఆయన ఆశించారు

చైనా సంస్థానాయకులను కూడా చెన్ ఇ యీ సందర్భంలో కలుసుకొన్నారు వారంతా ఇండొనేషియా జాతీయం కావాలని చెన్ ఇ సలహా ఇచ్చారు.

నిర్మల్ పురపాలక సంఘ ఎన్నికలు

17 స్థానాలకు 54 మంది పోటీ

ఆదిలాబాద్, ఏప్రిల్ 2

నిర్మల్ పట్టణ పురపాలక సంఘ ఎన్నికలకు, వివిధ పార్టీల ప్రచారం ఉధృతంగా సాగుతున్నది. మొత్తం 17 స్థానాలకు 54 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు కమ్యూనిస్టుపారి ఇతర అభ్యుదయ వాదులతో కలిసి 'ప్రజాభివృద్ధి సంఘటన'ను ఏర్పాటు చేసింది వీరు 16 స్థానాలకు పోటీ చేస్తున్నారు ఒకరు ఉపసంహరించుకొన్నారు వారి ఎన్నికల చిహ్నం 'తాను' కొందరు పౌర సంఘం అనే పేరుతో 16 స్థానాలకు పోటీచేస్తున్నారు కాంగ్రెస్ అనుకూలవర్గాలు 16 స్థానాలకు స్వతంత్రులు ఆ స్థానాలకు పోటీ చేస్తున్నారు అభ్యుదయ సంఘటన పక్షానికి శ్రీ యస్ కె అహ్మద్ నాయకుడు

ఆదిలాబాద్ పురపాలక సంఘ ఎన్నికలు

వివిధ పార్టీల ప్రచారం

ఆదిలాబాద్, ఏప్రిల్ 2

ఏప్రియల్ 26 న జరుగనున్న ఆదిలాబాద్ పురపాలక సంఘానికి కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు తమ తమ ఎన్నికల ప్రచారాన్ని ఉధృతంగా ప్రారంభించాయి

కమ్యూనిస్టు పారి మొత్తం 17 సానాలకు పోటీ చేస్తున్నది 5 సానాల కుత్రికోణ పోటీ, 12 సానాలకు ముఖాముఖి పోటీ జరుగుతున్నది

ఘన్‌పూరు గ్రామ పంచాయతీసమితి

గ్రామసహాయకులకు శిక్షణ

వరంగల్, ఏప్రిల్ 2

ఘన్‌పూరు పంచాయతీ సమితి గ్రామసహాయకులకు శిక్షణ శిబిరాన్ని మల్కాపూరు గ్రామంలో మార్చి 22 నుంచీ మూడురోజులు నడిపారు వెంకటాద్రిపేట, మాల్కాపూరు, లింగంపల్లినుంచి వచ్చిన50 మంది గ్రామ సహాయకులకు శిక్షణ ఇచ్చారు వ్యవసాయం పశుపోషణ, పంచాయతీలు, సహకారం మొదలైన వివిధ అంశాలపై యీ శిక్షణ ఇచ్చారు తాత్కాలిగ అధ్యక్షుడు శ్రీ పి రాఘవేంద్రరావు యీ శిబిరానికి ప్రారంభోత్సవంచేశారు, సమాజాభివృద్ధి అధికారి శ్రీ యస్ వెంకటరెడ్డి యీ శిక్షణ ఉద్దేశాన్ని వివరించారు

సాంఘికవిద్యాధికారి శ్రీ కె. శ్రీనివాసరెడ్డి యీ శిబిరాన్ని నిర్వహించారు.

ఘనపురం బ్లాకు అధ్యక్షుని ఎన్నిక

హైదరాబాద్, ఏప్రిల్ 2

ఘనపురం బ్లాకు సమితి అధ్యక్షుడుగా శ్రీ రాఘురావును ఓడించి శ్రీ కిషన్‌రావు ఎన్నికైనట్లుతెలిసింది

మెదక్ జిల్లా స్వతంత్ర పార్టీ

మెదక్, ఏప్రిల్ 2

ఆంధ్రప్రదేశ్ శాసనసభా స్వతంత్ర పార్టీనాయకులు శ్రీ గౌతులచ్చన్న మెదక్‌జిల్లా స్వతంత్ర పారికార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు

ఈసందర్భంలో మెదక్ బస్‌స్టాండ్ వద్ద మెదక్‌జిలా స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షులు శ్రీ రామచంద్రరావు దేశపాండె అడ్వోకేట్ అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో శ్రీయుతులు గౌతులచ్చన్న, డి రాజగోపాల నాయుడు (శాసనసభా స్వతంత్ర పార్టి ఉపనాయకుడు)ఇ వి. పద్మనాభన్ అహమ్మద్ మొహియుద్దీన్ ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టి కార్యదర్శి శ్రీ జి ఎం ఖాన్‌లోధ్ ప్రభృతులు ప్రసంగించారు

స్వతంత్రపార్టి ధనికులపార్టీ అని కాంగ్రెస్‌వారు చేస్తున్న ఆరోపణలను త్రోసిపుచ్చుతూ శ్రీలచ్చన్న కాంగ్రెసు శాసన సభ్యులుగాను, పార్లమెంటు సభ్యులుగాను, మంత్రులుగా నూ ఉన్న పెద్దపెద్ద భూస్వాముల 'రాజు'ల పేర్లను చదివి వినిపించారు జిలా స్వతంత్రపార్టి కార్యదర్శి శ్రీ దామోదరం కృతజ్ఞతలతో సభముగిసింది.

క్రీడాభూమి

భారత, థాయిలాండ్ బ్యాడ్‌మింటన్ టెస్ట్

నేడే నగరంలో ప్రారంభం

హైదరాబాద్, ఏప్రిల్ 2

భారత - థాయ్‌లాండ్ దేశాల మధ్య మొదటిటెస్టు బాడ్‌మింటన్ పోటీలు రేపు ఇక్కడ ప్రారంభమవుతాయి.

రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి ఈ పోటీలకు ప్రారంభోత్సవం చేస్తారు

రేపు, ఈ రెండు జట్లమధ్య రెండు సింగిల్సు, రెండు డబుల్స్ పోటీలు జరుగుతాయి

తక్కిన మూడు సింగిల్స్, రెండు డబుల్స్ పోటీలు మంగళవారంనాడు జరుగుతాయి

థాయ్‌లాండ్ జట్టు ఆటగాళ్లు ఢిల్లీ నుండి రేపుఉదయం ఇక్కడికి వస్తున్నారు.

ఈ జట్టు ఇంతవరకు లాహోరులో జరిగిన "థామస్ కప్" పోటీలలో పాకిస్తాన్ జట్టును, బాంకాంగ్‌లో జరిగిన పోటీల సెమిఫైనల్స్‌లో భారత జట్టును ఓడించింది మలయా జట్టు పై కూడా విజయం పొందింది

భారతజట్టు ఆటగాళ్ళ పేర్లు:- త్రిలోక్‌నాథ్‌సేన్ (కాప్స్) శ్రీ సి డి దియోరాస్ శ్రీ దిత్రీఘోష్ శ్రీ ఎ ఐ షేక్, శ్రీ రాంకన్, శ్రీ నయాళ్

థాయ్‌లాండ్ జట్టు ఆటగాళ్లపేర్లు:- శ్రీయుతులు నవల్ సేవాతమర్, భుమ్‌పాల్ ప్రచన్‌పోరిబల్, చుహారత్ సటంకతమ్, భాప్ లార్ట్ ఛంకుం సోమ్‌నూక్ బూనాను కాంకన్, ఛనరాంగ్ రతన్‌సన్ నువాంగ్.

ఈ రెండు జట్లు మధ్య రెండవ టెస్ట్ పోటీ ఢిల్లీలో ఈ నెల 7, 8 తేదీలలో జరుగుతుంది

గోల్డ్ కప్ హాకీ

అధ్యక్షునిజట్టు పంజాబ్ పోలీసు మధ్య పోటీ డ్రా

బొంబాయి, ఏప్రిల్ 2

ఇక్కడ జరుగుతున్న గోల్డ్ కప్ "హాకీ పోటీల క్వార్టర్ ఫైనల్స్‌లో భారత హాకీ మండలి అధ్యక్షుని జట్టుకు, పంజాబ్ పోలీసు జట్టుకు మధ్య ఈ వేళ జరిగిన పోటీ డ్రా అయింది ఈ రెండు జట్లు మధ్య పోటీ తిరిగి మంగళవారం జరుగుతుంది.

అంతకు క్రితం బొంబాయి సెంట్రల్ రైల్వే జట్టు మైసూరు జట్టుపై నాలుగు గోళ్ళు చేసి విజయం పొందింది మైసూరు జట్టు ఒకగోలుకూడా చేయలేదు.

బొంబాయి కేంద్ర రైల్వే జట్టు, ఇక తాతాస్పోర్ట్స్ క్లబ్ జట్టును ఎదుర్కొంటుంది.

ఈ వేళ జరిగిన పోటీలు చాల తీవ్రంగా జరిగాయి సుమారు పదివేల మంది ఈ పోటీలను నేడు తిలకించారు.

ఒలింపిక్ ఆటగాళ్ళు, గురుదేవ్ సింగ్ ఉద్దామ్‌సింగ్‌లు పంజాబ్ జట్టు సభ్యులు అడుతున్నారు.

థాయిలాండ్‌పై ఇండియా విజయం

డేవిస్ కప్ టెన్నీస్ పోటీ

లక్నో, ఏప్రిల్ 2

ఇక్కడ జరుగుతున్న తూర్పుజోన్ "డేవిస్ కప్" టెన్నిస్ పోటీల సెమిఫైనల్స్-సింగిల్స్‌లో నిన్న భారత ఆటగాళ్ళు శ్రీ రామనాథ కృష్ణన్, శ్రీ జాయ్‌దీప్ ముఖర్జీలుథాయిలాండ్‌ఆటగాళ్ళను ఓడించారు.

భారత టెన్నిస్ ఛాంపియన్ శ్రీ రామనాథ కృష్ణన్ 6 0, 6 3, 6 1 పాయింట్లతో థాయిలాండ్ ఆటగాళ్ళు శ్రీ సేరి బార్వో చిండాను ఓడించారు

శ్రీ జయ్‌దీప్ ముఖర్జీ, 6 4 6 3 6 3 పాయింట్లతో థాయిలాండ్ ఉత్తమ ఆటగాడు శ్రీఎస్ కార్‌లాక్‌ను ఓడించారు

ఆలిండియా శివకుమార్ లాల్ ఫుట్‌బాల్ పోటీలు

హైదరాబాదు ఏప్రిల్ 2

ఆలిండియా శివకుమార్‌లాల్ ఛాలెంజి ఫుట్‌బాల్ రెండవ పోటీలు ఈ నెల 24 నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 12 న పోటీల కార్యక్రమాన్ని నిరయిస్తారు ప్రయిచేటు క్లబ్బులు ప్రవేశరుసుం లేకుండానే ఇందులో పాల్గొనవచ్చు. ఎంట్రీలు అహమ్మద్ మొహియుద్దీన్ కేరాప్ ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషను, ఫతేమైదానం విలాసానికి పంపాలి.

హైదరాబాద్ ఏప్రిల్ 2

సికిందరాబాద్ బంబాలా మైదానంలో రహీంఫుట్‌బాల్‌కోచింగ్ పాఠశాలవారు ఏప్రిల్ 15వ తేదీ నుండి ఒక శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తారు ఇందులో శిక్షణ పొందగోరు వారికి ప్రవేశరుసుం ఉండదు.

జర్నలిస్టుల సంఘం సమావేశం

(1వ పేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శి జిల్లాలలోని విలేకరులు కూడా పార్కింగ్ జర్నలిస్టుల చటం ప్రకారం పార్కింగ్ జర్నలిస్టులనే నిర్వచనం కిందకు వస్తారని చట్టంలోని సౌకర్యాలన్నీ వారికి కూడా వర్తిస్తాయని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును గురించి ప్రస్తావించారు ఆ సంవత్సరంలో కాఫీ హౌస్ కార్మికులకు స్కేళ్ళను అమలు పరచే విషయంలో కొన్ని పత్రికా సంస్థలతో ఒప్పందాలు కుదిరినాయని తెలిసి, ఇతర సంస్థలతో అటువంటి ఒప్పందాలే కుదరగలవన్న ఆశాభావాన్ని ప్రకటించారు.

రాజధాని నగరంలో ప్రభుత్వ పరిగణన పొందిన విలేకరులకు కల్పించిన బస్సు ఛార్జీల సౌకర్యాలనే జిల్లాలలో విలేకరులకు కూడా కల్పించాలని సమావేశం రోడ్డు రవాణా సంస్థను కోరినది.

మే నివరన త్రివేండ్రంలో జరగనున్న భారతీయ పత్రికా రచయితల మహా సభకు రాష్ట్ర ప్రతినిధులుగా శ్రీయుతులు బి సోమయాజులు, పి వి ఆర్ శర్మ, హెచ్. ఆచార్య జి. సుబ్బారావు, బి ఏ. ఓఝా, మానిక్‌సింగ్ వర్మ ఎన్నికైనారు.

నూతన కార్యవర్గం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 2

ఆంధ్రప్రదేశ్ వర్కింగు జర్నలిస్టుల యూనియన్ వార్షిక సర్వసభ్య సమావేశం ఈ ఉదయం యూనియన్ కార్యాలయంలో జరిగింది ఉపాధ్యక్షుడు శ్రీ ఎం చంద్రశేఖరం అధ్యక్షత వహించారు. ఈ దిగువ విధంగా నూతన కార్యనిర్వాహకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శ్రీటి వి కృష్ణా (ఆంధ్ర పత్రిక) అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరం (ఏలూరు)ఉపాధ్యక్షుడు. శ్రీజి. రామారావు(ఆంధ్ర జ్యోతి) ప్రధాన కార్యదర్శి; శ్రీ యుతులు జి యస్. వరదాచారి (ఆంధ్రభూమి) సి. వి. రాజగోపాలరావు (ఆంధ్ర పత్రిక) సహాయ కార్యదర్శులు శ్రీ దిగుమర్తి నరసింహారావు (విశాలాంధ్ర) కోశాధిపతి; శ్రీ యుతులు డి సీతారామ్ (స్టేట్స్‌మన్) బి నాగేశ్వరరావు (దక్కన్ క్రానికల్) సి హెచ్. ఆచార్య (గోలకొండ పత్రిక) శ్యామారావు హర్నూర్ (పి టి ఐ). బి సోమయాజులు (పి టి ఐ). ఎం హనుమంతరావు (మెయిల్). జి సుబ్బారావు (మెయిల్) ఏ సి లక్ష్మీనారాయణ (దక్కన్ క్రానికల్), టి.ఎస్ ధార్ (సియాసత్) కార్యవర్గ సభ్యులు.

సమాఖ్య కార్యవర్గానికి రాష్ట్ర ప్రతినిధిగా శ్రీ మహావిన్ కుర్వే ఎన్నికైనారు.

చినగొల్లపాలెం చోరీ

వస్తువులు పోలీసుల స్వాధీనం

మచిలీపట్నం, ఏప్రిల్ 2

ఇక్కడకు 36 మైళ్ళ దూరంలో ఉన్న చినగొల్లపాలెం గ్రామంలో ఇటీవల జరిగిన దొంగతనంలో పోయిన 25 వేల రూపాయల విలువగల నగలను బంటుమిల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంలో పోలీసులు మూడు పోలీసు కముజులు బ్రారావు, కొలాతి వీరవెంకయ్య రేపు నారాయుడు, చేసు తాతారావులను అరెస్టు చేశారు

విరు ఉగాది పండు రాత్రి చినగొల్ల పాళెం గ్రామంలోని ధనికురాలయిన కట్టూరి సీతా మహాలక్ష్మమ్మ యింటిలో ప్రవేశించి ఆమెను కర్రలతో కొట్టి గాయపరచి, ఆమె మెడ మామను గొంతు నులిమి, పెన పెట్టెను తీసుకొని పారిపోయారు. ఆమె వద్ద యితరులు తాకట్టుపెట్టిన 25 వేల రూపాయల విలువగల నగలు ఆ పెట్టెలో వున్నట్టు తెలుస్తున్నది

ఈ దొంగతనం వార్త చెవిన పడ బందరుడివిజన్ పోలీసు సూపరింటెండెంటు, శ్రీ శ్రీనివాసరావు సర్కిలు ఇనస్పెక్టరు శ్రీ యం లక్ష్మయ్య నాయుడు దర్యాప్తు చేయుటకు గా పాంబి, ఈ నేరములవద్దనుంచి నగలను స్వాధీనపరచుకున్నారు

ఈ దొంగలతో చేరిన మరొకనిని పట్టుకునేందుకూడా పోలీసులు ప్రయత్నిస్తున్నారు. (స్వ. వి.)

మరాట్వాడాకు గోదావరిలాలు

బృహత్పథకం తయారౌతున్నదని వెలడి

బెరంగాబాద్ ఏప్రిల్ 2

మరాట్వాడా జిల్లాలు, నాసిక్ అహమ్మద్‌నగర్ జిల్లాలలో భాగాలలో మాగాణి అభివృద్ధికి గోదావరిజలాలు వినియోగానికై బృహత్పథకం తయారుచేయనంకల్పించినటు మహారాష్ట్ర ఇరిగేషన్ కమిషన్ అధ్యక్షులు శ్రీ యస్ జి బార్వే నిన్న యిక్కడ పత్రికా విలేకరులతో మాటాడుతూ వెల్లడించారు.

ఈ బృహత్పథకం కొద్ది మాసాలలోనే తయారుకాగలదన్నారు.

మహారాష్ట్ర ఇరిగేషన్ సౌకర్యాల అభివృద్ధికి సూచనలు గావించుటకు గత సంవత్సరం నియమితమైన ఈ బార్వే కమిషన్ వారు యీ సంవత్సరాంతం లోగానే తన శిఫారసులను అందజేయగలదని వారన్నారు

హిందూస్తాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ

ఒక్కనెలలో 131 యంత్రాల ఉత్పత్తి

బెంగుళూరు, ఏప్రిల్ 2

గత మార్చినెలలో అంతకు పూర్వం యేఒక్క నెలలోను ఉత్పత్తి కానన్ని తంత్రాలు హిందూస్తాన్ యంత్రపరికరాల కర్మాగారంలో తయారైనాయి మార్చినెలలో ఉత్పత్తిఅయిన 131 యంత్రాలతో కలసి. యీ కర్మాగారంలో గత ఆరిక సంవత్సరంలో మొత్తం వెయ్యి యంత్రాలు తయారైనాయి ప్రణాళికా లక్ష్యంమాత్రం సంవత్సరానికి 400 యంత్రాల ఉత్పత్తియే అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలోను (1959-60) యీ కర్మాగారంలో 702 యంత్రాలు ఉత్పత్తిఅయినాయి

భారత-టిబెట్ సరిహద్దులో భూకంపం

బొంబాయి ఏప్రిల్ 2

బొంబాయికి 1525 మైళ్లదూరంలో భారత-టిబెట్ సరిహద్దులో, సిమ్లాకు ఈశాన్యదిక్కున భారత సరిహద్దువైపున నిన్న రాత్రి గం 8.5-8 నిలకు భూకంపం కలిగినట్టు కోలాబా అబ్జర్వేటరీ వారు కనుకొన్నారు.

బొగ్గు ఉత్పాదన అధికం చేయడానికి నూతన పథకాలు

జాతీయ బొగ్గు అభివృద్ధి మండలిచే ప్రణాళికా, ఉత్పత్తి విభాగాల ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

జాతీయ బొగ్గు అభివృద్ధి మండలివారు దేశంలో బొగ్గుఉత్పత్తిని అధికంచేయడానికి తమ ప్రణాళికా, ఉత్పత్తివిభాగాల పనివేగాన్ని పెంచబోతున్నారు తృతీయ ప్రణాళికా కాలంలో ప్రభుత్వరంగంలో 1 70 00,000 అదనపు బొగ్గు ఉత్పత్తిని సాధించడానికి వీరు ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాన్ని నిర్ణయించుకున్నట్టు ఈవేళ ఇక్కడ తెలియవచ్చింది.

ప్రపంచంలో బొగ్గు ఉత్పత్తిలో అధునిక పరివర్తనలను దృష్టిలో ఉంచుకుని ఈ మండలివారి సమగ్ర అధికారాలలో ప్రణాళికా, ఉత్పత్తి విభాగాలను ఏర్పాటుచేస్తున్నారు వివిధప్రాంతాలలో పనిచేస్తున్న గనుల చీఫ్ ఇంజనీర్ల కార్యకలాపాలను వీరు నెలకొల్పనున్న ఉత్పత్తి విభాగంసమన్వయంచేస్తుంది. ఈచీఫ్ ఇంజనీర్లందరి మీద ఒక ప్రొదక్షన్ ఇంజనీరు ఉంటారు. పోతే వారు నెలకొల్పబోయే ప్రణాళికా విభాగం వివిధ గనులను సర్వేచేసి ఏవారానికావారం నిర్దిష్టమైన ఉత్పత్తి కార్యక్రమాన్ని నిర్ణయం చేస్తుంది బొగ్గు పరిశ్రమలో ఇలా ముందుగానే ఉత్పత్తి కార్యక్రమాన్ని నిర్దిష్టంగా నిరయం చేసుకోవడంభారతదేశంలో ఇదే తొలిసారి

బొగ్గు పరిశ్రమ సంక్లిష్టయాంత్రిక రంగానికి అవసరమైన విడిభాగాలన్నింటినీ మన దేశంలోనే తయారు చేయడానికి ఈ మండలి ప్రణాళికలను తయారు చేస్తున్నది.

దిగుమతులలో సహజంగా జరిగే ఆలస్యం వల్లనైతే నేమి, విదేశీ మారకద్రవ్యం కొరతవల్ల నైతేనేమి సమయానికి విడిబాగాలు అందక ఇదివర కనేకసార్లు ఉత్పత్తి నిలిచిపోయిన సందర్భాలున్నాయి

బీహారు రాష్ట్రంలో రాంగడ్ వద్ద ఉన్న ఈ మండలి వర్క్‌షాపులో సంవత్సరానికి రు. 35 లక్షల విలువగల విడిభాగాల ఉత్పత్తి జరుగుతుంది.

రష్యాప్రభుత్వ సహాయంతో మధ్యప్రదేశ్‌లో విడిభాగాల కర్మాగారాన్ని స్థాపించాలనే బృహత్పథకం ఒకటి మండలి పరిశీలనలో ఉన్నది ఒక సంవత్సరం లోపల దీనికి రూపకల్పన పూర్తికావచ్చు. బహుశా ఇది మధ్య ప్రదేశ్‌లోని వైకుంఠపురం వద్ద నెలకొనవచ్చు.

హిందుస్తాన్ స్టీల్ కంపెనీతో కలసి సంయుక్తంగా తంతి తపాలా సౌకర్యాలు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని మండలి ప్రతిపాదిస్తున్నది మామూలు మార్గాలలో సమాచారం పొందడం సాధ్యంకాదు కనుక తమ కార్యకలాపాలకోసం ప్రత్యేకంగా తంతి ఏర్పాటు చేసుకోవాలని ఈ మండలి తలంపు ఇందు నిమిత్తం పథకాలు సిద్ధమౌతున్నాయి.

ప్రదర్శన సంఘంచే పాలిటెక్నిక్

పథకాన్ని ఆమోదిస్తూ వార్షిక సమావేశంలో తీర్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 2

ప్రదర్శనసంఘం 18 వ వార్షిక సమావేశం సంఘఉపాధ్యక్షుడు శ్రీ శంకర్‌జీ అధ్యక్షతను నిన్న జరిగిందిసభాకార్యక్రమంప్రారంభానికి ముందు మార్చి 24 న దివంగతులైన ప్రదర్శన సంఘ ప్రముఖ సభ్యుడు నవాబ్ అజీజ్ అహమ్మద్ ఖాన్ సంస్కరణార్థం సభ్యులు 2 నిమిషాలు మౌనం వహించారు.

వార్షిక నివేదికను 1959 - 60 జమా ఖర్చులను ఆమోదించారు.

1960 61 కి మెసర్స్ వి. కె. దాగే అండ్ కంపెనీని ఛార్టర్ అకౌంటెంట్సుగా నియమించారు.

పాలిటెక్నిక్‌సంఘ అధ్యక్షుడు శ్రీ యల్.యస్. గుప్త బాలికల పాలిటెక్నిక్‌ను ప్రారంభించటంలో ఉన్న ఉద్దేశాన్ని వివరించారు. ప్రదర్శన సంఘంచే పాలి టెక్నిక్‌ను ప్రారంభించే పథకాన్ని సభ వారు ఆమోదించారు.

ఏప్రిల్ 7వ తేదీ మధ్యాహ్నం 2-30 గంటలకు

బ్రహ్మాండమైన విడుదల

అపూర్వ పౌరాణిక చిత్రరాజం

అద్భుత ఛాయాగ్రహణం : కనీ వినీ ఎరుగని నృత్యాలు :

బలమైన కథా సంవిధానం